


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 19 | జూన్ | 2025 | పేజీలు : 19


ఏసీబీ అధికారులకు చిక్కిన

## మరో అవినీతి చేప



2 లో

### సూర్య ఎఫెక్ట్

## సూర్య వార్తకు స్పందన

తాగుబోతులకు అడ్డాగా మారిన ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ వార్త పై స్పందించిన అధికారులు

ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం

త్వరలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం



సూర్య

తాగుబోతులకు అడ్డాగా మారిన ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్....

2 లో




# నేలకొరిగిన ఉద్యమ కెరటం

మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్

నేలకొరిగిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యులు గాజర్ల రవి

శాంతి చర్చల్లో పాల్గొన్న గణేష్

పోరు బాటలో నాడు అన్న ఆజాద్... నేడు తమ్ముడు రవి

ముగిసిన నలుబై ఏళ్ల ఉద్యమ ప్రస్థానం

శోకసంద్రంలో మునిగిన కుటుంబసభ్యులు, బంధుమిత్రులు

టేకుమట్ల జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య : 40 ఏళ్ల కింద ట ఉద్యమంలో పీడిత ప్రజల కోసం ఉద్యమ బాట పట్టిన మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి అలియాస్ గణేష్ అలి యాస్ ఉదయ్ బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందడం వెలిశాలలో తీవ్ర విషాదం నెలకొని ఉంది . భూస్వామ్య పెత్తందారి వ్యవస్థలో జరు గుతున్న అవినీతిని చూసి తాడిత పీడిత ప్రజల కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం ఉద్యమ బాట పట్టిన మావో యిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ గణేష్ ఉద్యమ ప్రస్థానం ముగిసింది మిగతా 2లో..

# బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో...?

సగం బీటి రోడ్డు...

సగం కంకర రోడ్డు

రెండు సంవత్సరాలు కావస్తున్న పూర్తికాని సగం బీటీ రోడ్డు పనులు

ప్రభుత్వ సొమ్ము మాయం....

రోడ్డు పనులు ఆగం

బీటి రోడ్డు నాణ్యత లేదని ప్రశ్నిస్తే.... రోడ్డు పనులు మధ్యలో ఆపేసిన కాంట్రాక్టర్

మొండ్రాయి గొల్లపల్లె నుండి కొమ్మాల గ్రామం వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులు శూన్యం

పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు





సంగెం, జూన్ 18, ( మేజర్ న్యూస్ సూర్య ) : ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తుంటే.. కాంట్రాక్టర్ మాత్రం నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి ఇష్టానుసారం గా కాసుల కోసం కక్కుర్తి పడి నాసిరకంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టారని ప్రజలు ఆరో పిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం సగం బీటి రోడ్డు సగం కంకర రోడ్డు పోసి కాంట్రాక్టర్ వదిలేశారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గొల్లపల్లె గ్రామం నుండి కొమ్మాల అంగడికి వెళ్లే దారి అద్వానంగా మారి ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రావెల్ వేయాల్సిన సమయంలో సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి కానీ అధికారులు నిర్లక్ష్యం చేశారు. నాణ్యత కలిగిన గ్రావెల్స్ మిగతా 5లో..






## మంత్రి మంద వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య : హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రి మంద వివేక్ వెంకటస్వామి భూగర్భ గ నులు, కార్మిక, ఉపాధి కల్పన, పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందున వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ బెల్లంపల్లి ఎమ్మెల్యే మంద వినోద్ కుమార్ తో కలిసి మంత్రి వివేక ఛాంబర్ లో పుష్ప గుచ్చము అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య ఎఫెక్ట్

## సూర్య వార్తకు స్పందన

**తాగుబోతులకు అడ్డాగా మారిన**

**ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ వార్త పై స్పందించిన అధికారులు**

**ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం**

**త్వరలో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం**

**వివరాలు వెల్లడించిన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి**



కేసముద్రం, జూన్ 18 : తాగుబోతులకు అడ్డాగా మారిన ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్... ప్రహరీ గోడ లేకపోవడంతో యదేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ.. అనే శీర్షికతో ఈనెల 17వ తేదీన సూర్య దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఒకే ఆవరణలో కొన్ని సంవత్సరాలుగా మండల విద్యా వనరుల కేంద్రం, ప్రాథమిక పాఠశాలలు కొనసాగుతున్నాయి.గత సంవత్సరం ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద నుండి ప్రవహించిన వరద నీటి ఉధృతికి విద్యా సంస్థ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూలిపోవడంతో పాటు ఎంఆర్సీ, ప్రాథమిక పాఠశాల నీట మునిగాయి.ముఖ్యంగా ఎంఆర్సీ వెనుక భాగం పాఠశాల వైపు ఉన్న ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసం కావడంతో పాఠశాల, ఎంఆర్సీ ఆవరణ మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు దర్శనం ఇవ్వడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.వరదల అనంతరం సంబంధిత అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించినప్పటికీ ప్రహరీ గోడ మరమ్మతులకు నోచుకోలేదని సూర్య దినపత్రికలో ప్రచురితమైన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రహరీ గోడ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ... మండల విద్యా వనరుల కేంద్రం, ప్రాథమిక పాఠశాల చుట్టూ కూలిపోయిన ప్రహరీ గోడ పునర్నిర్మాణ పనులు చేపట్టేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు అనుమతుల కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత, పాఠశాల వాతావరణం మెరుగుపడేందుకు ప్రహరీ గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి తెలిపారు.

# నేలకొరిగిన ఉద్యమ కెరటం

మొదటి పేజీ తరువాయి..



టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల కుటుంబ అన్న దమ్ములు ఇద్దరు గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ భాస్కర్ అతని సతీమణి 2008లో జరిగిన ఏటూర్ నాగారం కంతనపల్లి అడవుల్లో నాడు ఎన్ కౌంటర్ కాగా నేడు గాజర్ల రవి అలి యాస్ గణేష్ అలియాస్ ఉదయ్ అన్న ఇచ్చిన ఉద్య మస్ఫూర్తితో అడవి బాట పట్టి అంచలంచలేక ఎదిగి బుధవారం ఆంధ్రప్రదేశ్ జిల్లా ఉదయం అల్లూరి సీతారా మరాజు జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల మల్లయ్య కనకమ్మ దంపతులకు ఐదుగురు కుమారులు జన్మించారు గాజర్ల రామయ్య, గాజర్ల సమ్మయ్య, గాజర్ల సారయ్య, గాజర్ల రవి, గాజర్ల అశోక్ జన్మించారు. వీరి కుటుంబం వృత్తిరీత్యా కళ్ళు గీస్తూ, వారి కుండ బడిన ఎనిమిదేకరాల భూమిని వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉండేవారు. వెలిశాల గ్రామంలో భూస్వామ్య పెత్తందారుల ఆగడాలు ఎక్కువ కావడంతో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ భాస్కర్ వారిని ఎదిరిస్తూ, ఉండేవాడు 1987లో గుమ్మడవెల్లి సహకార సంఘం ఎన్నికలలో పోటీ చేశాడు. ప్రత్యర్థి అయిన నల్ల కృష్ణారెడ్డి రిగ్గింగ్ చేసి ఓడించడంతో మన స్థాపానికి గురై అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమా నికి ఆకర్షితుడై దళ సభ్యుడిగా చిట్యాల దళకమండర్ గా అంచలంచలుగా ఎదుగుతూ 2008లో జరిగిన ఎటునాగారం కంతానపల్లి ఎన్ కౌంటర్ లో ఆయన ఉద్యమం సహచరి రమ, ఆయన మృతి చెందారు. అన్నస్ఫూర్తితో ఉద్యమంలో కొనసాగు తున్న గాజర్ల రవి అలియాస్ గణేష్ 1992లో పీపుల్స్ వార్ లో చేరి అంచలంచలుగా ఎదిగి చర్చల ప్రతినిధిగా కొనసాగి, ఏఓబి కార్యదర్శిగా కొనసాగుతూ బుధవారం ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లోఅసువులు బాషాడని, విషయం తెలిసిన వెలిశాల గ్రామం ఉలిక్కిపడింది. నాడు విప్లవ బీజాలు నాటిన వెలిశాల నేడు శోకసంద్రంలో మునిగింది. భూస్వామ్య పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా, తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న ఆ గ్రామ ముద్దుబిడ్డ, అజ్ఞాత వైపు అడుగులు వేసి ఏనాడు వెనుదిరిగి చూడలేదు. పోరుబాటలోనే అంచెలం చెలుగా ఎదిగి, చివరికి అల్లూరి సీతారామరాజు జిల్లా మారె డుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నేలకొరిగాడు. మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి అలియా స్ గణేశ్.. గాజర్ల రవి మృతి చెందాడన్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధుమి త్రులు శోకసంద్రంలో మునిగారు..



### ఆపరేషన్ కగార్

మావోయిస్టులకు శాపంలా మారింది. వరుస ఎన్కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇవాళ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలో భీకర ఎన్కౌంటర్ జరిగింది. మారెడుమిల్లి అటవీ ప్రాంతంలోని కొయ్యలగూడెం సమీపంలో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వారికి మావోయిస్టులు ఎదురుపడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెలిశాల కు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ తో పాటు మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా మరో దళ సభ్యుడు కూడా మృతి చెందినట్లుగా తెలు స్తోంది. అయితే, ఎన్కౌంటర్ జరిగిన స్థలంలో మూడు ఆట-47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

### ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చలకు..

గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా వెలిశాల. ఆయన సోదరులు గాజర్ల సారయ్య అలియాస్ , భాస్కర్ అలియాస్ ఆజాద్, గాజర్ల అశోక్ (ఐతు) కూడా మావోయిస్టు పార్టీలో పని చేస్తూ అనారోగ్య కారణాల వల్ల పోలీ సులకు లొంగిపోయారు.. సోదరుడు గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ భాస్కర్ గతంలో జరిగిన ఓ ఎన్కౌంటర్లో మృతి చెందగా.. మరో సోదరుడు అశోక్ కొన్నాళ్ల క్రితం పోలీసుల ఎదుట సరెండర్ అయ్యాడు. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004, అక్టోబర్లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరఫున ప్రతినిధిగా ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ పాల్గొ న్నారు. ఆ శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన మరో అవినీతి చేప

మహబూబాబాద్ టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ లో విద్యుత్ శాఖ ఎస్ ఈ నరేష్ ఏసీబీకి పట్టుబడ్డాడు గుత్తేదారు నుంచి 80 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఇంట్లో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. రాష్ట్రంలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. అవినీతి తిమింగలాలకు దడ పుట్టిస్తున్నారు. లంచాలకు మరిగిన అవినీతి అధికారిని ట్రాప్ చేసి పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న విద్యుత్ అధికారిని అదుపులోకి తీసుకున్నారు. హస్తినాపురం కాలనీలో విద్యుత్ అధికారి నరేష్ ఏసీబీ వలలో చిక్కుకున్నాడు. 80 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ ను లంచం డిమాండ్ చేయడంతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచానికి మరిగి అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన సమాచారంతో ఇంట్లో పలు డాక్యుమెంట్లు, ఆస్తుల వివరాలను తనిఖీ చేస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



### ఉచిత ఉపాధి శిక్షణా కోర్సులను

## యువత సద్వినియోగం చేసుకోవాలి

### ప్రతిమ ఫౌండేషన్ సమన్వయకర్త వంగ గీతారెడ్డి



మల్హర్, జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచర్ల గ్రామంలోని పాత గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్, టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రాల్లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (బ్యాంకింగ్), హోమ్ ఎయిడ్ హెల్త్,ఏసీ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, సోలార్ టెక్నీషియన్,మహిళలకు టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ సమన్వయకర్త గీతారెడ్డి తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి 18-30 సంవత్సరాల వయస్సులోపు కలిగి, కనీస విద్యార్హత కోర్సును బట్టి పదవతరగతి,ఇంటర్,డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ,యువకులు ఆయా కోర్సుల్లో చేరవచ్చని,ప్రవేశాలకు ఈ నెల 25వ తేదీ లోపు 99597 94433,6281840860 నెంబర్ యందు సంప్రదించి పేరు నమోదు చేసుకోవచ్చని,శిక్షణాకాలంలో ఉచిత భోజన,వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజర్లు ఉమా శంకర్, రాజ్ కుమార్, రాజశేఖర్ లు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలలో చేరాలనుకునే విద్యార్థులకు ఆహ్వానం



గీసుగొండ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు 2025-26 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థినీ, విద్యార్థుల ఎంపికకు 15.06.2025 ఎచ్ టిటిపి://టాస్. తెలంగాణ జిఓవి.ఇన్/ వెబ్సైట్లో నమోదు చేసుకొవాలని, మండలంలోని అన్ని పాఠశాలల మూడవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు 01.09.2016 నుంచి 31.08.2017 మధ్య జన్మించిన విద్యార్థినీ, విద్యార్థులు అర్హులని, రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు18.06.2025 గీసుగొండ మండల స్థాయి ఎంపికకు జెడ్ పి హెచ్ ఎస్ గీసుగొండ మండల గైడ్ టీచర్ తో ఉదయము 9.30 కు వయసు ధృవీకరణ స్టడీ సర్టిఫికెటు,ఒక ఫోటోతో హాజరు కాగలరని మండల విద్యా శాఖ అధికారి వై.సాంబయ్య తెలిపారు.వివరాలకు శ్రీనివాస్ 9949781845 ఫిజికల్ డైరెక్టర్ సంప్రదించాలని పేర్కొన్నారు.

### గీసుగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా కె.శోభా దేవి



గీసుగొండ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా కె.శోభా దేవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు

**రూ.50 వేలు తీసుకొని ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నారు**

**అక్రమాలకు పాల్పడినవారిని ఆధారాలతో సహా బయటపెడతాం**

**వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మాట తప్పిన ఎమ్మెల్యే**

**ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి**

**16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్**

**గరీబ్ నగర్ లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని**

**వికలాంగురాలి ఆవేదన..మద్దతుగా నిలిచిన కార్పొరేటర్**



గీసుగొండ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ నాయకులు రూ.50 వేలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నారని 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ ఆరోపించారు.బుధవారం వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ గరీబ్ నగర్ లో వికలాంగురాలికి ఇళ్ళు మంజూరు చేయకపోవడంతో కార్పొరేటర్ మండిపడ్డారు.ఈ



సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలు జరిగాయని,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు లో స్థానిక పరకాల ఎమ్మెల్యే కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,తన అనుచరులకు మాత్రమే కేటాయించి అసలైన అర్హులను విస్మరించారని అన్నారు.గతంలో గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయి ప్రొసీడింగ్స్ అందుకునే లోపు ప్రభుత్వం మారడంతో పిల్లర్లు సైతం నిర్మించుకున్న గరీబ్ నగర్ కు చెందిన లింగంపెల్లి నిర్మల అనే వికలాంగురాలు నిరాశ్రయురాలు అయిందని అన్నారు.గృహ లక్ష్మి పథకంలో బాగంగా పిల్లర్ల దశలో ఉన్న వికలాంగుగాలికి ప్రత్యేక చొరవ చూపి ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నికల సందర్భంగా వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట తప్పాడని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తీరును ఎండగడతామని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల అమలు కోసం ప్రజలతో కలసి పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బీ.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు పోగుల సంజీవ,గ్రామ పార్టీ నాయకులు బొజ్జం తిరుపతి,నరసింహ,ఎస్.కె అంజాద్,బొంత రవి,ఏడాకుల మోహన్ రెడ్డి,రాజారాం, కన్నెబోయిన. రాజు,మెండు. రామకృష్ణ, రాజేందర్, మురళి ,యశోద, అశోక్ ,చిరు, తదితరులు పాల్గొన్నారు.

### వికసిత్ భారత్ లక్ష్యంగా సంకల్ప సభను

## విజయవంతం చేయాలి

### భాజపా మండలాధ్యక్షులు బండి శ్రీనివాస్



రేగొండ,జూన్ 18,మేజర్ న్యూస్ (సూర్య) : వికసిత్ భారత్ లక్ష్యంగా సంకల్ప సభను విజయవంతం చేయాలని బుధవారం భాజపా మండలాధ్యక్షులు బండి శ్రీనివాస్ కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి గ్రామంలో నేడు(గురువారం) ఉదయం 8 గంటలకు వికసిత్ భారత్ యొక్క అమృతకాల సుపరిపాలన పేదల సంక్షేమానికి మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సంకల్ప సభను నిర్వహించడం జరుగుతుందని భాజపా మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న నేపథ్యంలో వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో దేశవ్యాప్తంగా సంకల్ప సభలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఇట్టి తరుణంలో గత 11 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రజల మద్దతుతో మరింత బలపరచడానికి ఈ సంకల్ప సభను నేడు దుంపిల్లపల్లి గ్రామంలో నిర్వహించబడుతున్నామన్నారు. కావున ఈ సభకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి పధాధికారులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు,బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు అందరూ హాజరై సంకల్ప సభను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపికలు

### మండల విద్యాధికారి కొమురయ్య



స్టేషన్ ఘనపూర్, జూన్ 18,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర స్పోర్టట్స్ స్కూల్లో ప్రవేశం కొరకు నేటి గురువారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య తెలిపారు.హకీంపేట,కరీంనగర్, ఆదిలాబాద్ లలోని రాష్ట్ర ప్రభుత్వ క్రీడ పాఠశాలల్లో 2025 - 2026 విద్యాసంవత్సరంలో ప్రవేశానికి నాలుగవ తరగతి విద్యార్థులు అర్హులు అన్నారు, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్టట్స్ స్కూల్లో నాలుగవ తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల25వ తేదీన జనగాం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి ఎంపికల్లో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాల కొరకు స్టేషన్ ఘనపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి (77995 52233) నెంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.

## ఆర్థిక సాయం అందజేత



గీసుగొండ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): మరియాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంట శేషగిరిరావు మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి మృతుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం పంపగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగోని రాజకుమార్,రడం భరత్ కుమార్ ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఊకల్ మాజీ ఎంపీటీసీ వీరారావు,కొనాయిమాకుల మాజీ సర్పంచ్ డోల చిన్ని,గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ గోనెమల్లారెడ్డి,మరియాపురం మాజీ సర్పంచ్లు బోనాల అశోక్, రఘుసాల నర్సింగరావు,ఊకల్ సొసైటీ మాజీ చైర్మన్ వీరస్వామి,మాజీ వార్డ్ మెంబర్ దిలీప్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సిహెచ్ రాజమౌళి,బిట్ల శివప్రసాద్,మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ రామకృష్ణ రావులను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్18, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ బుధవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదేవిధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన బల్దియా కమిషనర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: బల్దియా కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ బుధవారం హన్మకొండ లోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

# వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 18 (మేజర్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, 10మండలాల అధికారులు, ఏపిఎంలు, పంచాయితి సెక్రటరీలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి





వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, ఏపిఎం లు, సిసి లు, పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది

# లైసెన్స్డ్ సర్వేయర్లుగా రాణించాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది లైసెన్స్డ్ సర్వేయర్లుగా రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో మే 26 నుండి జూలై 26 వరకు 50 రోజుల పాటు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏడి సర్వే అండ్ ల్యాండ్ కారడ్స్ మన్యంకొండ లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు రాణించాలంటే పూర్తిస్థాయిలో శిక్షణ వినియోగించు కుంటేనే సాధ్యమవుతుంద న్నారు. సర్వేయర్ల కొరత ఉందని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు తప్పని సరిగా రాణిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం లోనే రెవెన్యూ శాఖలో ఎల్ఆర్ఎస్, మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ ,జియోగ్రఫీ సర్వీసెస్ జిఎస్ మ్యాపింగ్ వాటిలలో సర్వేయర్ల ఆవశ్యకత ఉన్నందున భవిష్యత్తు ఉజ్వలంగా కొనసాగు తుందన్నారు. ప్రైవేట్ పరంగా కూడా సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. థియరీ అనంతరం కళాశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సర్వేయర్స్ కు ప్రాక్టికల్స్ నిర్వహించడంతో కలెక్టర్ స్వయంగా





ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వే ను ప్రత్యక్షంగా పరిశీలించారు.కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, సర్వే ఏడి మన్యంకొండ ,శాఖ సిబ్బంది, సర్వేయర్లుగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో...?




మొదటి పేజీ తరువాయి..

వాడాల్సి ఉండగా అవేవీ లేకుండా మట్టిన్ని పోసి రోలింగ్ చేశారు. దాని పై కంకర వేసి సన్నని కంకర చిప్స్ కంకరని పూసి వదిలేసి వెళ్లారు.అధికారుల నిర్లక్ష్యం, పాలకులఆలసత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పల్లెల అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. ఏ ఒక్కపనిలో కూడా నాణ్యత లేకపోగా మంజూరైన నిధుల్లో సగం కూడా ఖర్చు చేయకుండా, తమ జేబుల్లోకి మళ్లించుకుంటున్నారన్న ఆరోపణలు వినపడుతున్నాయి . కాంట్రాక్టర్ల నుంచి అధికారులు పర్సంటేజ్ల రూపంలో ముడుపులు పుచ్చుకున్నారా ! నాణ్యత విషయాన్ని గాలికి వదిలేసినారా!. ఏమి అర్థం కావటం లేదు సగం కంకర రోడ్డు తో వదిలేసిన కాంట్రాక్టర్ అవినీతి ఏ మేరకు రాజ్యమేలుతుందనేది స్పష్టమవుతుంది. గొల్లపల్లె నుంచి కొమ్మాల తండా గ్రామం వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీగా మారుస్తామని అప్పటి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆర్భాటంగా 2023 పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి లక్షల సొమ్ము కేటాయించినట్టు పేర్కొన్నారు. బీటీ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం వేసి రెండు సంవత్సరాలు పూర్తయినా కేవలం ఐదు కిలోమీటర్ల దూరం కలిగి ఉన్న రోడ్డు నేటికీ సగం బీటీ రోడ్డు సగం కంకర రోడ్డుతో నిర్మాణ పనులు ఆపేసినారు.రహదారుల నిర్మాణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నాయకులు చెప్పుకొచ్చారు. కానీ అవేం లేకుండా రహదారుల నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి. అక్కడే ఉందని ప్రజలు అంటున్నారు. బీటీ రోడ్డు వేస్తున్న క్రమంలో నాణ్యత లేదని ప్రజలు ప్రశ్నించగా మధ్యలో రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిపివేశారని కాంట్రాక్టర్ పై గ్రామస్తులు మండిపడుతున్నారు.

### తరచుగా రోడ్డు ప్రమాదాలు..

మొండ్రాయి గొల్లపల్లె నుంచి కొమ్మాల అంగడి వరకు కంకర తేలి ఉండడంతో ప్రయాణికులు ఎదురెదురుగా ఒకేసారి రెండు వాహనాలు ఎదురైతే తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్న మంచి రోడ్డును తవ్వి కొత్త రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని ఎంతో ఆశ పడ్డాం కానీ అలా లేదు. కంకరపర్చి బిటి మరిచిపోవడంతో నిత్యం రోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బంది కరంగా ఉందని బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా పనులు ముందుకు సాగకపోవడంపై అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై మహిళలు మండిపడుతున్నారు. తరచూ జరుగుతున్న యాక్సిడెంట్లతో ప్రమాదకరంగా మారిన కొమ్మాల తండ దారిపై ప్రయాణించాలంటే భయం వేస్తుందని వాహనదారులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామస్తుల ఆవేదన మాటల వర్షం...

రోడుపై నుంచి వెళ్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదంటున్నారు. వర్షం పడితే కంకర రోడ్లపై తేలడంతో ద్విచక్ర వాహనాలు నడపడం కష్టతరంగా మారిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రతి శనివారం అంగడి వెళ్లే దారి కావడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని రైతులు బావి దగ్గరికి ఎడ్ల బండ్లతో వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులు తాను గెలిస్తే మొదట రోడ్డు వేయిస్తానని చెబుతారు తప్ప గెలిచిన తరువాత మొఖం చాటేస్తూ పట్టించుకోవడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. సంగెం మండలంలోని ప్రతి గ్రామం నుండి వచ్చే గేదెల వాహనాలు అంగడివైపు వెళ్తున్న క్రమంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రజా అవసరాలకు అనుగుణంగా అప్పటి ఎమ్మెల్యే ఈ రోడ్డు వేస్తానని మాట ఇచ్చిన కూడా అభివృద్ధి పదంలో నడిపించడంలో కాంట్రాక్టరు విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. అంగడి దారి వల్ల ప్రజలకు,వ్యాపారులకు ,ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉంటుంది. నిత్యం దొరకని వస్తువులు క్రయవిక్రయాలు జరుపుకునేందుకు అనువైన కేంద్రం. చుట్టుపక్కల గ్రామాల రైతులు,వ్యాపారస్తులు, ప్రజలు ఉత్సాహంగా సంతకు వెళ్లే దారి . ప్రాచీనమైన వస్తు మార్పిడి పద్ధతి దీని నుంచే మొదలయ్యింది. వివిధ గ్రామాల నుంచి విభిన్న జాతుల ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలను, వివిధ రకాల పంటలను సంబంధించిన ఉల్లినారు, మిరప నారు రైతులు ఈ రోడ్డు గుండానే తీసుకొని గ్రామాలకు వెళ్తారు.ప్రభుత్వము మేల్కొని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని అలా చేస్తేనే ప్రజలు ఓట్లు వేస్తారని లేదంటే ఎన్నికల సమయంలో నిలదీస్తామని అన్నారు. ఇకనైనా జిల్లా అధికారులు మండల అధికారులు మేల్కొని నాణ్యమైన బీటి రోడ్డును వేయించగలరని గ్రామస్తులు వేడుకుంటున్నారు.






## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాటు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఈనెల 24, 21వ తేదీలలో ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించబోతున్న జిల్లా స్థాయి స్పోరట్స్ స్కూల్ సెలక్షన్స్ కు ఈ నెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణ లో చేపట్ట వలసిన బాధ్యతలను, పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగాకు సంబంధించిన పోస్టర్, జిల్లా స్థాయి స్పోరట్స్ స్కూల్ సెలక్షన్స్ పోస్టర్లనుకలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డివై ఎస్ ఓ సత్యవాణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, పురావస్తు శాఖ కంజర్వేషన్ అసిస్టెంట్ నవీన్, ఎన్ వై కె కోఆర్డినేటర్ అన్వేష్, ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, జిల్లాకు సంబంధించిన సీనియర్ యోగ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మిక పర్యటనలు

ఏబిసి సెంటర్, నర్సరీ, జంక్షన్ లతో పాటు స్మార్ట్ పనుల పరిశీలన

హనుమకొండ, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో బుధవారం బల్దియా కమిషనర్ ఛాహత్ బాజ్ పాయ్ క్షేత్ర స్థాయి లో పర్యటించారు. ఈ సందర్భం గా హసన్ పర్తి సమీపం లో గల జంతువుల శస్త్ర చికిత్స కేంద్రాన్ని , తిరుమల జంక్షన్ ప్రాంతంలో గల నాలా స్మార్ట్ సిటీ పనుల పురోగతి తో పాటు బాలసముద్రం ప్రాంతంలో బల్దియా నిర్వహిస్తున రెండు నర్సరీలను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఏబిసి కేంద్రం లో పర్యటించి కుక్కలకు నిర్వహించే శస్త్ర చికిత్సల తీరు ను డాక్టర్లను అడిగి



తెలుసుకుని ప్రతి రోజు ఎన్ని కుక్కలకు చికిత్సలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గోకుల్ నగర్ ప్రాంతంలో పర్యటించి రోడ్డు డ్రైన్ ను, రాజాజీ నగర్ ప్రాంతం లో రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పైడిపల్లి



మడికొండ ప్రాంతాలలో నిర్మించిన రెండు రోడ్ ల బిల్లుల చెల్లింపుకై నిర్మిత రోడ్ లను కమిషనర్ పరిశీలించి కొలతలు వేసి వాస్తవికతను నిర్ధారించుకున్నారు. బల్దియా హన్మకొండ లోని బాల సముద్రం లో నిర్వహిస్తున్న రెండు నర్సరీ లను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హోమ్ స్టేట్ మొక్కల పంపిణీ లో భాగం గా ప్రతి



ఇంటికి పూల మొక్కలను అందజేయాల్సి ఉంటుందని అన్నారు. పొడవైన మొక్కలను ప్లాంటేషన్ కోసం వినియోగించాలని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన రోడ్ ప్రాంతాల్లో ఉన్న మీడియన్స్ పై దృష్టి సారించి ఉంచాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు, హెచ్ ఓ రమేష్, ఏం హెచ్ ఓ డా. రాజేష్ ,ఈ ఈ రవికుమార్ ,సంతోష్ బాబు, మాధవి లత , స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్, ఓలేటి డిఈ లు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బ్యాంకు అకౌంట్ వివరాలు నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారిచంద్రన్ కుమార్



స్టేషన్ ఘనపూర్, జూన్18,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం 2025 వానకాలం పంటకు గాను రైతుభరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తుంది. ఇందులో భాగంగా జూన్ 05-2025 వరకు కొత్తగా పట్టపాస్బుక్ వచ్చిన రైతులందరూ తమ బ్యాంకు అకౌంట్ వివరాలు నమోదు చేసుకోవాలని స్టేషన్ ఘనపూర్ మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్ బుధవారం తెలిపారు. నమోదు చేసుకోడానికి జూన్ 20 చివరి తేదీ అని పేర్కొన్నారు.కావున నూతనంగా పట్టా పాస్బుక్ వచ్చి ఇప్పటివరకు నమోదు చేసుకొని రైతులు ఈ నెల 20 లోపు ఆయా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసువాలని తెలియజేశారు.

## నేటి ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని వినియోగించుకోవాలి

స్టేషన్ ఘనపూర్,జూన్18,మేజర్ న్యూస్(సూర్య):లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్, హన్మకొండక వారిచే ఉచిత కంటి పరీక్షల శిబిరం నేటి గురువారం రోజున స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పాత గాంధీ చౌరస్తా వద్దగల మమత ఆసుపత్రిలో ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించబడుతుందని క్లబ్ అధ్యక్షులు అంబటి కిషన్ రాజు,మొహమ్మద్ దస్తగిరి బుధవారం తెలిపారు.ఈ శిబిరంలో కంటిలో దుర్మాంసం పెరిగినవారికి ఉచితంగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయబడునని పేర్కొన్నారు.చికిత్స చేయించుకొను వారిని ఆసుపత్రి వారు వారి వాహనంలో ఘనపూర్ నుంచి హన్మకొండకు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనంలోనే ఘనపూర్ వరకు పంపిస్తారని తెలిపారు.కావున ఆపరేషన్ చేయించికొను వారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు , రెండు రోజులకు సరిపడా బట్టలు తీసుకొని వెళ్లాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఘనపూర్ మండల ప్రజలు వినియోగంహుకోవాలని వారు కోరారు.

### తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్




పరకాల, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వ ర్యంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయలేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు, రీఎంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపున హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్లో విచ్చల విడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న డీఈవో చూసి చూసినట్టుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేని, నిబంధనలు పాటించని పాఠశాలలను గుర్తించి పర్మిషన్ రద్దు చేయాలి అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ,పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, రవళి, ప్రవళిక ,సుజాత, మౌనిక, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### ఇండ్ల కేటాయింపుల్లో అవినీతి అక్రమాలను అరికట్టాలి

### కౌలు రైతులకు వెంటనే రైతు భరోసా వర్తింపజేయాలి

### సన్న వడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలి

### ములుగు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

### మాజీ జడ్పీ చైర్ పర్సన్ బాడె నాగజ్యోతి




తాడ్వాయి జూన్ 18మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బాడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో అర్హులైన నీరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె మండిపడ్డారు. జిల్లాలలో అర్హులకు కాకుండా అనర్హులకు కట్టబెట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అసలైన లబ్ధిదారులను జాబితాలో చేర్చకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డబ్బులు చెల్లించిన వారికి ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు చేశారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలల అయినా కూడా ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని, కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.సన్న ధాన్యానికి ఇచ్చే 500 బోనస్ వెంటనే చెల్లించాలని రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని మంత్రి సీతక్క ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరో మాట మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మాట ఇచ్చి తప్పడం కాంగ్రెస్ కి వెన్నతో పెట్టిన విద్యనే అని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు దుండగుల మల్లయ్య,మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్,మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్ రావు,మహిళా మండల అధ్యక్షురాలు సామ నాగక్క,బీరెల్లి మాజీ సర్పంచ్ జాజా చంద్రం, గ్రామ కమిటీ అధ్యక్షులు దాయ రోషన్న,మాజీ మండల ఉపాధ్యక్షులు పెనక విశ్వనాథం, జిల్లా నాయకురాలు ఇరుప విజయ, సమన్వయ కమిటీ సభ్యులు జాడి బాబురావు,సీనియర్ నాయకులు మోరే నరసింగరావు, భాషని సురేష్,బెజ్జూరి శ్రీకాంత్,బాగే రాములు, లక్ష్మణ్,బీరెల్లి సోషల్ మీడియాగడదాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతల హుండీల ఆదాయం 36 లక్షలు

తాడ్వాయి జూన్ 18మేజర్ న్యూస్ సూర్య :సమ్మక్క సారలమ్మల హుండీల ఆదాయం 36 లక్షలు వచ్చినట్లు స్థానిక ఈవో వీరస్వామి తెలిపారు.బుధవారం సమ్మక్క సారలమ్మల కళ్యాణ మండపంలో సీసీ కెమెరాల నిఘాలో పోలీసు బందోబస్తు నడుమ మార్చి నుంచి జూన్ వరకు భక్తులు సమర్పించిన 20 హుండీ లను మేడారంలోని కళ్యాణ మండపంలో లెక్కించారు.సమ్మక్క ఆదాయం 18,36,233 రూపాయలు, సారలమ్మ హుండి ఆదాయం 1659383, పగిడిద్దరాజు ఆదాయం 72,289, గోవిందరాజు హుండీ ఆదాయం 81 463 రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. మొత్తం హుండీల ఆదాయం 36,49363 వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు,పూజారులు, దేవాదాయ శాఖ అధికారులు క్రాంతి ,మధు,రాజేశ్వరరావు, బాలకృష్ణ, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.





## యోగా చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవు

### యోగా గురువు కొలుగూరి రాజేశ్వర్ రావు



పరకాల, జూన్ 18, మేజర్ న్యూస్ , యోగా చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవని యోగా గురువు కొలుగూరి రాజేశ్వర్ రావు అన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌన్ డౌన్ గా ప్రతి రోజు ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 5.30 గంటల నుండి 7 గంటల వరకు పరకాల పట్టణంలోని గణపతి కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా యోగా చేయాలని, యోగా చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరవన్నారు. యోగా చేద్దాం అందరూ ఆరోగ్యంగా ఉందామన్నారు.

# పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలి





## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## 45,46 డివిజన్ లలో క్షేత్ర స్థాయిలో సందర్శన

వరంగల్ టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం నగర పరిధి లోని 45,46 డివిజన్ లోని కడిపికొండ, రామన్న పేట ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా కమిషనర్ 45వ డివిజన్ లో డీసిల్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో కు అందజేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరు తూ నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల కు సంబంధించిన అవగాహన పై ముద్రించిన కరపత్రాలను స్థానికులకు అందజేసి గృహాలకు స్టికర్ లను అంటించారు. శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి విధి నిర్వహణ తీరు ను సిబ్బందిని అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ప్రధాన రహదారులతో పాటు అప్రోచ్ రోడ్లను శుభ్రంగా ఉంచాలని ప్రజల నుండి ఏలాంటి ఫిర్యాదులు రాకుండా సందుల్లోకి వెళ్లి చెత్త సేకరణ జరపాలని అన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా గైర్హాజరూ కాకూడదని సూచించారు. డంప్ యార్డ్ ను క్షేత్ర స్థాయిలో సందర్శించి బయో మైనింగ్ నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భం గా నిర్వాహకులు చెత్త ను ప్రాసెసింగ్ పూర్తి చేయడం జరిగిందని వారం రోజుల్లో డిస్పోస్ చేసి అందజేస్తామని తెలియజేశారు. వేవయింగ్ మిషన్ పని తీరు ను కమిషనర్ పరిశీలించారు. రామన్నపేట ప్రాంతంలో గ్రేవీ యార్డును పరిశీలించిన కమిషనర్ గేటును ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా నీటి నాణ్యత నిర్ధారణ లో భాగం గా క్లోరినేషన్ ప్రక్రియను పరిశీలించారు. డంప్ యార్డ్ ప్రాంతం లో బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, ఈ ఈ సంతోష్ బాబు, ఏ ఈ రామన్న, సానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు




# టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన ఝూన్సీ రెడ్డి కి శుభాకాంక్షలు

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్

## (టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్

తొర్రూర్ జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య): నూతన తెలంగాణ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుకి బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా ఎంపికైన శుభ సందర్భంగా, సూర్య తెలుగు దినపత్రిక తొర్రూరు డివిజన్ ఆర్ సి రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, ఝూన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ, ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించి, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు, ఝూన్సీ రెడ్డి అమూల్యమైన సేవలు అందించాలని, కోరారు. ఈ పదవి రావడం, పాలకుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ అధిష్టానం అందించిన, అరుదైన గౌరవమని, ఆయన పేర్కొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో అతి తక్కువ కాలంలోనే ఝూన్సీ రెడ్డి సముచిత స్థానం సంపాదించి, ప్రతిభకు దగ్గ గుర్తింపు లభించడం,, అభినందనీయమన్నారు. ఝూన్సీ రెడ్డి, కలకాలం ఆయురారోగ్యాలతో, సకల సౌభాగ్యాలతో, నిండా నూరేళ్లు, చల్లగా ఉండాలని సురేందర్ ఆకాంక్షించారు.



## ప్రతి ఒక్కరికి అండగా ఉండేది

# కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ వైస్ ఎంపీపీజెల్ల వెంకటేష్

## సీఎంఆర్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

నెల్లికుదురు జూన్ 18 మేజర్ న్యూస్(సూర్య): ప్రతి ఒక్కరికిఅండగా ఉండేదికాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ వైస్ఎంపీపీ జెల్లా వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోనిబ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలోఎమ్మెల్యే ఆదేశాల మేరకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునుమాజీ వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్ చేతుల మీదుగా లబ్ధిదారులు బేతమల్ల మమతకు 44 వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లిప్రతి ఒక్కరికి మంచి జరిగేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెరుమాండ్ల మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ తాళ్ల ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిచిన్నబోయిన శ్రీనివాస్, మైనార్టీ ఆర్గనైజర్ ఎండి ఇస్మాయిల్,పయ్యావుల యాకన్న,తెప్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జిల్లా టాస్కోఫోర్స్ సమావేశం కలెక్టరేట్లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్పైదృష్టి సారించాలన్నారు. ఇటుకల పరిశ్రమ, బీడి, చిన్నతరహా పరిశ్రమలు, దుకాణాలు తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించాలన్నారు. హార్వెస్టింగ్ పనుల్లో తనిఖీ నిర్వహించాలని సూచించారు. బాల కార్మికుల చట్టం, 1986, జేజే చట్టం మరియు భారతీయ న్యాయ సంహిత (ఆ్రఖ), 2023 కింద బాల కార్మికులను నియమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల కార్మికుల నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. జిల్లాలో చైల్డ్లేబర్ విజిలెన్స్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. బడి బయట ఉన్న బాలలను గుర్తించటం, వీధి బాలలుగా, బాల కార్మికులుగా ఉన్న బాలలను రక్షించాలని అన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ నారాయణ స్వామి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే గౌరవం సాధ్యం





**తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం లో పాల్గొన్న కలెక్టర్**

**మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన**

**బడిబాటలో విద్యార్థుల నమోదు పరిశీలించిన కలెక్టర్**

ఖిలా వరంగల్, జూన్18, మేజర్ న్యూస్ సూర్య: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని, విద్యతోనే గౌరవం సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని కరీమాబాద్ మధ్య కోటలలో గల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. హాజరు పట్టికలు, రిజిస్టర్లు, తరగతి గదులను పరిశీలించారు కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి కలెక్టర్ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఖిలా వరంగల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది చిన్నారులను చేర్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి చదువు సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం స్కూళ్లలో మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలు వినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నూతన మెను ప్రకారం పిల్లలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా బుక్స్ నోట్ బుక్స్ యూనిఫారమ్స్ ఇస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్లి రవి, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలి



**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ అర్బన్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారంజనగామ పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా విద్యాశాఖ, మండల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారుల తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులను





వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామపంచాయతీ లోని ప్రీ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి స్కూల్ ను ప్రారంభోత్సవం చేశారు. అదే స్కూల్ ఆవరణలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నందున విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, మండల విద్యాశాఖ అధికారి, రోడ్లు భవనాల శాఖ అధికారులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**బల్దిగా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష**



వరంగల్ టౌన్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పరిధి లోని 66 డివిజన్ లలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులతో పాటు స్మార్ట్ సిటీ పనుల పురోగతిని కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు అట్టి పనులకు కేటాయించిన నిధులు పనులకు జరిపిన చెల్లింపులు మిగతా పనుల కొనసాగింపు తదితర వివరాలను స్మార్ట్ సిటీ పిఎంసిని అడిగి తెలుసు కున్నారు. 66 డివిజన్ లో వ్యాప్తంగా ఒక్కో ఏఈ కి కేటాయించిన డివిజన్లు ,డి ఈల పర్యవేక్షణలో పనిచేస్తున్న ఏఈల సంఖ్య ఎంత, గరిష్టంగా ఒక ఏ ఈ కి ఎన్ని డివిజన్లు కేటాయించారు, తదితర వివరాలతో పాటు ప్రస్తుతం ఒక్కో ఈఈ కి కేటాయించిన అభివృద్ధి పనుల సంఖ్య ను అడిగి తెలుసు కున్నారు. ఎలక్ట్రిక్ , క్వాలిటీ కంట్రోల్ విభాగాల పనితీరు వారి జాబ్ చాట్ ను కమిషనర్ అడిగి తెలుసుకుని పనుల నాణ్యతను ఏ విధంగా నిర్ధారిస్తారో తాను క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఇంచార్జ్ ఎస్ ఈ శ్రీనివాస్, ఈఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మధులత తో పాటు స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి, డిఈ లు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం విలువ చిన్నారి ప్రాణం

## డయేరియా నిర్మూలన ప్రాధాన్యాన్ని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు లు మరియు ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో సంపూర్ణంగా వివరించాలి

### ఏటూరునాగారం సిడిపిఓ ప్రేమలత




ఏటూరునాగారం. జూన్ 18.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం ఐటిడిఎ సమావేశ మందిరం లోబుధవారం రోజున ఐసిడిఎస్ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా డయేరియా నిర్మూలనకొరకు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలను సమాయత్తం చేయడం కోసం వారికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా ఏటూరునాగారం, మంగపేట,కన్నాయిగూడెం మండలాల నుండి డి ఆర్ డి ఏ , ఐకెపి ల ఆధ్వర్యంలో ను మహిళా సంఘాల ప్రతినిధులకు కూడా ఏటూరునాగారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓ ప్రత్యేక కార్యక్రమం లో డయేరియా నిర్మూలనపై కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐసిడిఎస్ సీడీపీఓ ఈ పి . ప్రేమలత మాటాడుతూ వచ్చేది వర్షాకాలం కావున ఎన్నో రకాల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సీజనల్ వ్యాధుల్లో ముఖ్యంగా చిన్నారుల్లో డయేరియా అనేది అతి సామాన్యంగా కనిపించే అత్యంత ప్రమాదకరమైన సమస్య అని హెచ్చరించారు. సాధారణ ఓఆర్ఎస్ ద్రావణం మరియు జింక్ టాబ్లెట్ లను సకాలంలో వినియోగించడం ద్వారా ఈ డయేరియాను చాలా అద్భుతంగా నివారించవచ్చు అని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం విలువ చిన్నారి ప్రాణం కాబట్టి క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీచర్లకు సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు వారి చేతులను పరిశుభ్రాగా ఉంచుకునేలా అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న మనమంతా 'స్టాప్ డయేరియా' అనే నినాదాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని మనమంతా పని చేద్దామని ఆకాంక్షించారు. అనంతరం వైద్య అధికారి డాక్టర్అంగడి సుమలత మాట్లాడుతూ వచ్చేది వ్యాధుల సీజన్ కాబట్టి క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అయిన ఏ ఎన్ ఎం లు మరియు ఆశ కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసుకొని క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు .వానలు మొదలు కాగానే ముఖ్యంగా చిన్నారులు అధికంగా ఇన్ఫెక్షన్ల భారిన పడే ప్రమాదం ఉంది, అందులో ముఖ్యంగా డయేరియా సమస్య అతి ముఖ్యమైనది. కావున ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ఓఆర్ఎస్ మరియు జింక్ టాబ్లెట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు సరైన మోతాదులో ఓ. ఆర్. ఎస్. ద్రావణం అందించడం మరియు జింక్ టాబ్లెట్ లు వేసుకోవలసిన మోతాదును గూర్చి ప్రజలకు, తల్లితండ్రులకు డెమో చేసి చూపాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వంటి వివిధ వ్యాధుల బారి నుండి మనల్ని మనం రక్షించుకోవాలంటే ముందు జాగ్రత్త అనేది అత్యంత ప్రభావితమైన మందుగా భావించి తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతే చాలా ముఖ్యంగా అని ప్రజలను అవగాహన పర్చాలని సూచించారు. అనంతరం యోగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈపి ప్రేమలత మాట్లాడుతూ యోగాను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆనందం, ఆరోగ్యం మరియు ఆత్మ జ్ఞానం లతో వసుదైక కుటుంబంగా జీవిద్దామంటూ, ఆరోగ్యానికి మెట్లు ఆహారపు అలవాట్లే అని అన్నారు. చివరగా అంతర్జాతీయ దశాబ్ది యోగా దినోత్సవాలను పురస్కరించుకొని యోగా గురూజీ యోగి రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారికి యోగా ప్రాముఖ్యత పై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కారం ప్రపంచాన్ని నిర్మించడానికి ఐక్య భావన, సమగ్ర దృష్టి మరియు సమ భావనలతోని ప్రపంచ దేశాలు ముందుకు వెళ్ళగలిగితే ఆరోగ్య కర ప్రపంచాన్ని నిర్మిస్తూ మళ్ళీ విశ్వ గురు గా మన భారత్ ఆవిర్భవిస్తుంది అభిలషించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సెక్టార్ల సూపర్వైజర్లు శ్రీ విద్య, పుష్పవతి, ఏటూరునాగారం మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో తనిఖీలు

వరంగల్, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో వరంగల్ రైల్వే స్టేషన్లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ శివకేశవులతో పాటు ఆర్ఎస్ఐ లు మనోజ్, నాగరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.










# వ్యాధి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

## డీఎంహెచ్ వో గోపాల్ రావు

ములుగు రూరల్, జూన్ 18 ( మేజర్ న్యూస్ సూర్య ) : ప్రజలు ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు కోరారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములుగు మండలం రామచంద్రపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమంలో హైపర్ టెన్షన్, డయాబెటిక్, టీబి, సుఖ వ్యాధులు, హెచ్ఐవి వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దానితో పాటు వ్యాధులు రాకుండా శారీరక శ్రమ, ఆరోగ్య సూత్రాలు, ముందస్తు జాగ్రత్తలను పాటించాలని అన్నారు. పోషకాహార ఆహారాన్ని తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది వ్యాధులు దరిదాపులకు రాకుండా ఉంటాయని వివరించారు. వ్యాధి నిర్ధారణఅయిన వ్యక్తులకు వెంటనే మందులను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రామచంద్రాపూర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి, సకాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి ఆరోగ్యవంతమైన పిల్లలుగా తయారు చేసే బాధ్యత ఆరోగ్య, ఆశా కార్యకర్తలపై ఉన్నదన్నారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ప్రతి ఆశా




కార్యకర్త వారానికి ఒక ఇంటిని రెండు పర్యాయాలు సందర్శించాలని, దోమల లార్వా కంటైనర్లను తొలగించి, నీటి నిలువలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్, హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, ఆరోగ్య కార్యకర్త శ్రీలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# జానపద కళలు తెలంగాణ ప్రజల కళా రుచికి చక్కని నిదర్శనాలుగా నిలుస్తాయి

పరకాల, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య: జానపద కళలు తెలంగాణ ప్రజల కళా రుచుకి చక్కని నిదర్శనాలుగా నిలుస్తాయని కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా పరకాల పట్టణం లోని ఎఫ్.జె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కళాకారుల సంఘం వరంగల్,హన్మకొండ,భూపాలపల్లి జిల్లాల కళాకారుల సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో ఆటలకు, పాటలకు విడదీయలేని బంధం ఉన్నదని తెలిపారు. ఇక్కడి కళలు ప్రజా కళలు పాటలు, గేయాలు,కధలు మొదలైన సారస్వతము అనేక కళా రూపాల్లో వైభవాన్ని పల్లె ప్రజల నాలుక మీద నాట్యమాడుతాయని అవే జానపద కళలు అని ఇవి తెలంగాణ ప్రజల కళారుచికి చక్కని నిదర్శనాలుగా నిలుస్తాయని తెలిపారు. పల్లె ప్రకృతి రమణీయత శ్రమ సౌందర్యం తోటి వారి పట్ల ఆప్యాయతను కనబరచడం, ప్రకృతిని ప్రేమించడం, జానపదాల్లో అంతర్లీన అంశాలు అని అన్నారు. హంగు, ఆర్భాటం లేకుండా సులువైన చిన్న చిన్న పదాలతో లోతైన అర్థం తెలియజెప్పడమే జానపద గొప్పదనం అని పేర్కొన్నారు. భిన్నత్వం నెలకొన్న భారతావనిలో భిన్న కళారూపాలు ప్రదర్శితమవుతూ వినోదాన్ని మానసిక ప్రశాంతతను చేకూర్చుతాయని అయితే ఇవి క్రమేపీ అంతరించిపోతూ



అవసానదశకు చేరుకుంటున్నాయని తెలిపారు. వాటిని కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపైన ఉందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీ, ప్రధాన కార్యదర్శి ఉందేకోటి కవిత, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిమ్మల రాజు, దయాకర్, పూర్ణయ్య, సీనియర్ కళాకారులు బండి సమ్మయ్య, భూక్య శ్రీనివాస్, బర్ల గట్టయ్య, నల్ల ధర్మారెడ్డి,ఉడుత మల్లయ్య, కోగిల రవి (డబ్బాల్) ,సాద సాంబయ్య, హనుమంత రావు,గడ్డం మూగయ్య, అలువాల రాజేందర్, పైళ్ల సమ్మయ్య, తాడేం సమ్మక్క, మాటేటి రజిత, జన్ను రజిత, పంగ భాగ్యలత, కోరుకంటి వనమాల తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ వరంగల్ మహానగర కార్యదర్శిగా బెల్లం కార్తీక్



వర్ధన్నపేట జూన్ 19 మేజర్ న్యూస్ సూర్య: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహానగర నూతన కార్యవర్గాన్ని హనుమకొండలోని సామ జగన్మోహన్ స్మారక భవన్ లో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్ హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. నూతన కార్యదర్శిగా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన బెల్లం కార్తీక్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా బెల్లం కార్తీక్ మాట్లాడుతూ తను బాల్యం నుండి ఆర్ఎస్ఎస్ సంఘ శాఖకు వెళ్లి తనలో జాతీయ భావాలను నింపుకొని ఏబీవీపీ కార్యకర్తగా పనిచేస్తున్నా అని అన్నారు. గతంలో వరంగల్ మహానగర సంయుక్త కార్యదర్శిగా, వరంగల్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించి, ప్రస్తుతం వరంగల్ మహానగర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా తన నా మీద నమ్మకంతో నన్ను నియమించి నందుకు వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ కి విభాగ వ్యవస్థకు ప్రముఖ్ నాగరాజు కి జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ కి , జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి ప్రయాణించాలి



గోవిందరావుపేట, జూన్ 18 (మేజర్ న్యూస్ సూర్య): ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాల గురవుతూ కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని, హెల్మెట్ ధరించి ప్రయాణించడం వల్ల 99 శాతం ప్రాణాపాయ నుండి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. రవాణా నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించడం వల్ల క్షేమంగా గమ్యం చేరుకునే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధిస్తామని, ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ వివరించారు.

## ఇప్పగూడెంలో ఘనంగా పండుతాళ్ల పండుగ



స్టేషన్ ఘనపూర్, జూన్18,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామలో గౌడన్నలు పండుతాళ్ల పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద మందపురం శివాజీ గౌడ్ పండుతాళ్ల పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా శివాజీ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా తాటి చెట్లకుపండుతాడు కల్లు పారడం మొదలు కాగానే ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందాపురం మహేష్ గౌడ్, మహేందర్ గౌడ్, మందాపురం ఎల్ల గౌడ్, పల్లె రవీందర్ గౌడ్, చట్ల రాజు గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన



తాడ్వాయి జూన్ 18మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆశ్రమ హైస్కూల్ విద్యార్థులు, టీచర్లకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ స్టేషన్లో విషయాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోక్సో చట్టం, సైబర్ నేరాలు,రోడ్ సేఫ్టీ,మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి మొబైల్ ఫోన్ వినియోగం, సోషల్ మీడియా,స్కూల్ పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ సందర్శించినందుకు గుర్తుగా కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థికి ఒక వాటర్ బాటిల్ అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి సహకరిస్తా

### మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, జూన్18,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని అతి పురాతమైన పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణం కొరకు సహకరించాలని మాజీ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డ,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డిలను గ్రామస్తులు కోరడం జరిగింది.ఈ మేరకు బుధవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి గుడిని పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేబాలయం గ్రామంలోని అన్నికులాల వారు కొలిచే అతి పురాతనమైన దేవాలయమన్నారు.ఈ ఆలయంలో పూజారులకు కూర్చొని పూజలు చేయడానికి అసౌకర్యంగా ఉండడం చేత గుడి పునర్నిర్మాణం చేయడానికి గ్రామస్తులతో చర్చించడం జరిగిందని ఇందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంబోజి మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,చల్ల అంజి రెడ్డి, బూషిరెడ్డి మల్లారెడ్డి, తాటికొం డ రమేష్, మారపాక రాజు, దామెర ఎల్లయ్య, అక్కినపల్లి సత్యం, ఏదునూరి సాంబయ్య,రాజారపు



అంకుస్, బర్మా మల్లేశం,నలిమెల ఏలియా, అక్కినపెల్లి వెంకటయ్య, అక్కినపల్లి మల్లయ్య , తాటికొండ సంపత్, కుసుమ రమేష్,నీల వెంకటయ్య,బలిజ రాజు,పాలకుర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద ఎరువుల ట్రాక్టర్ విచారించి వదిలిపెట్టిన అధికారులు



వాజేడు జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని చెరుకూరు గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన ఎరువుల ట్రాక్టర్ ను వ్యవసాయ అధికారి మరియు పోలీస్ కలిసి స్వాధీన పరుచుకుని విచారించారు .చెరుకూరు గ్రామానికి చెందిన కాటంరాజు కు చెందినవిగా గుర్తించారు. అతను వ్యవసాయ నిమిత్తం ఏటూరు నాగారం నుంచి యూరియా బస్తాలను తీసుకువస్తున్నట్లు నిర్ణయించిన అధికారులు ఆ యూరియా బస్తాలను రైతు ఇంటి వద్ద దిగుమతి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముంజ మహేష్ వాజేడు ఎస్సై జక్కుల సతీష్ ఏఈఓ హరీష్ పాల్గొన్నారు



# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎంపికైన విద్యార్థులు



గణపురం రూరల్ జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించినట్లు మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కోసరి సరిత, సాంబరాజు, గఫూర్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



చిట్యాల, జూన్ 19 మేజర్ న్యూస్: మండల స్థాయి స్పోరట్స్ స్కూల్ సెలక్షన్స్ పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగాయని ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానో ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సెలక్షన్ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ స్పోరట్స్ స్కూల్ లో అడ్మిషన్ కోసం మండలంలోని వివిధ గ్రామాల నుండి 55 మంది విద్యార్థులు మండల స్థాయి స్పోరట్స్ స్కూల్ సెలక్షన్స్ కు హాజరైనారని తెలిపారు ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు విద్యార్థులకు 9 క్రీడ అంశాలలో ఫిజికల్ టెస్టులను నిర్వహించి మండలం నుండి పది మంది బాలురలను పది మంది బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోరట్స్ స్కూల్ ఎంపిక కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి, ఫిజికల్ డైరెక్టర్లు బండి ప్రసాద్, నూకల లింగయ్య, తెడ్డు సరూప రాణి ,గాజర్ల శ్రీనివాస్, ఉమ, సంగా రఘుపతి, ఉపాధ్యాయులు సదయ్య, అనిల్, సిఆర్ పి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ



తాడ్వాయి జూన్ 18మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాటపురం గ్రామంలో నవీన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల ప్రైవేటు విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి (2009) విరుద్ధంగా స్కూల్ స్టేషనరీ సామాగ్రి ఇష్టానుసారంగా వారికి నచ్చిన రేట్లకు బుక్స్ అమ్మకాలు చేపడుతున్నారని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల స్టేషనరీ సామాగ్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్య అక్కు చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని మండల విద్యాధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కాటాపురంలో ఉన్న నవీన్ పబ్లిక్ ప్రైవేట్ పాఠశాలలో పరిమితికి మించి ఫీజులు తీసుకుంటూ ప్రశ్నించిన వారితో అమర్యాదగా మాట్లాడుతూ దోపిడికి పాల్పడుతోందాని విద్యాసంస్థను తానికి చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.లేని యెడల విద్యార్థుల తల్లిదండ్రులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన జ్యోతిర్మయి ని సన్మానించిన పి.ఆర్.ఆర్. ట్రస్ట్ వ్యవస్థాపకులు మడుగూరి నాగేశ్వరరావు



ఏటూరునాగారం. జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన సోదారి జ్యోతిర్మయి టీజీ పీఈ సెట్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పిఆర్ఆర్ చారిటీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మడుగూరి నాగేశ్వరరావు బుధవారం రోజున అభినందించారు .ఈ సందర్భంగా జ్యోతిర్మయిని క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ నగదు 2 వేలు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడా రంగంలో చదువులో రాణించాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయిని అభినందించారు. భవిష్యత్తులో అవసరమైతే సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చారిటీ ట్రస్ట్ సభ్యులు పాలకుర్తి శ్రీనివాస్ సంజీవ్ జ్యోతిర్మయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా సత్యనారాయణ



చిట్యాల, జూన్ 19, మేజర్ న్యూస్: మండల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్ అండ్ సీడ్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్ అండ్ సీడ్స్ యజమానులు సమావేశం నిర్వహించుకొని నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుమ్మడి సత్యనారాయణ, ఉపా ధ్యాక్షులుగా సర్వ రాజు, ప్రధాన కార్యదర్శి:పువ్వాటి హరికృష్ణ, సహాయ కార్యదర్శిగా కైరిక కిషన్ రావు, కోశాధికారిగా జిన్నె వేణు, కార్యవర్గ సభ్యులుగా మేకల శ్రీనివాస్, గంజి రవీందర్, జోగు భాను చందర్, మార్లె దేవేందర్ రెడ్డి, గుండెబోయిన మహేందర్ లను ఎన్నుకున్నారు.

# సరైన సమయంలోనే వరి నాట్లు వేసుకోవాలి

### నీటిని పొదుపుగా వాడుకోవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఘనప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు నీటి విడుదల



గణపురం రూరల్ జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య: ఘనప సముద్రం సరస్సు ఆయకట్టు రైతులు సరైన సమయంలోనే వరి నాట్లు వేసుకోవాలని నీటిని పులుపుగా వాడుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ లతో కలిసి నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పొలాలకు నీరు వెళ్లేందుకు



కాలువల్లో సిల్ట్ తీయించామని.రైతులు ముందస్తుగా వరి నాళ్లు పోసుకొని వరి పంటలను వేసుకోవాలని సూచించారు. అలాగే రైతులు భూసారం పెరిగేందుకు పచ్చిరొట్ట ఎరువులను వినియోగించుకోవాలని అనవసరంగా యూరియా అధిక మొత్తంలో వాడకూడదని అవసరాన్ని బట్టి మాత్రమే వాడాలని పశువుల ఎరువు వినియోగించాలని సూచించారునీటిని ముందస్తుగా విడుదల చేయడంతో గణపురం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐబి ఏఈ సమ్మారావ్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు దూడపాక శంకర్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎండి చోటే మియా కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పల్లెబాట



### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రెడ్డి

రాయపర్తి, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పల్లెబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హను మాండ్ల ఝూన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి, దర్యా తండ గ్రామాలలో నిర్వహించిన పల్లెబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝూన్సిరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పల్లెబాట ద్వారా ప్రజల గడపకు చేరి వారి మనసును తెలుసుకోవడమే మా ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలు కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాలలో ఉన్న రహదారి తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో చర్చించి పరిష్కారం చూపుతామని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషితో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచారి,ఆకుల సురేందర్ రావు,డైరెక్టర్ మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నంగునూరి అశోక్, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, మచ్చ నిలయ్య మంద పూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అతిసార నివారణకు ఓఆర్ఎస్, జింక్ వాడాలి
### స్టాప్ డయేరియా క్యాంపియన్ అవగాహన కార్యక్రమాలు
### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, డాక్టర్ మనోజ్





దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):అతిసార వ్యాధి నివారణకు అత్యంత ప్రభావవంతమైన చికిత్స విధానం ఓఆర్ఎస్, జింక్ వాడకమేనని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, డాక్టర్ మనోజ్ లు పేర్కొన్నారు. బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జూన్ 16 నుండి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపియన్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ లో చిన్నారుల తల్లిదండ్రులకు జింక్, ఓఆర్ఎస్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు శరీరంలో నీటి శాతం తగ్గితే చికాకు, మైకం, అకస్మారకస్థితి తదితర లక్షణాలు ఏర్పడతాయని ఓఆర్ఎస్, జింక్ వినియోగించడం వలన శరీరంలో ఉప్పు, ముఖ్యమైన పోషకార లోపాన్ని తీర్చుతుందన్నారు. 14 రోజుల పాటు జింక్ మాత్రలను రోజుకు ఒకసారి ఇవ్వాలన్నారు. వాతావరణ మార్పు, వర్షాలు, నీటి కాలుష్యంతో డయేరియా ప్రబలే అవకాశం ఉందని, పిల్లలు రోజుకు మూడు కంటే ఎక్కువ సార్లు నీళ్ల విరేచనాలు డయేరియాగా భావించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రవితేజ, డాక్టర్ మనోజ్ అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్ఎం వసంత హ్యాండ్ వాష్ గురించి, ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానంలో భాగంగా ఒక గ్లాసు వాటర్, ఒక టీ స్పూన్ చక్కెర, చిటికెడు ఉప్పు, రెండు చుక్కల నిమ్మరసం కలిపి ఓఆర్ఎస్ ను స్వయంగా ఇంట్లోనే తయారు చేసుకుని 5 సంవత్సరాలలోపు పిల్లలు, పెద్దవారు కూడా త్రాగవచ్చని తెలిపారు. అతిసార వ్యాధి నుండి చిన్నారులను కాపాడేందుకు ఓఆర్ఎస్, జింక్ ఎంతో మేలు చేస్తుందని, అతిసార నివారణకు చిన్నారుల తల్లిదండ్రులు సామాజిక బాధ్యత వహించి పిల్లలు డయేరియా బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు వైద్య ఆరోగ్యశాఖకు సహకరించాలని ఏఎన్ఎం వసంత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ అంగన్వాడి టీచర్ భాగ్య ఆశా వర్కర్ లక్ష్మి ఆయా చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీఐ జానకిరామ్ రెడ్డిని
### కలిసిన ఎస్ఐ సృజన్ కుమార్




దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):పాలకుర్తి నూతన సీఐగా వి. జానకిరామ్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతించారు. దేవరుప్పుల మండలంలోని శాంతి భద్రతల పరిస్థితిని, తదితర వివరాలను నూతన సిఐ తెలుసుకున్నారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన
# సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్.





మహబూబాబాద్ టౌన్, మే 18, మేజర్ న్యూస్(సూర్య):కృష్ణ కాలనీ సబ్ సెంటర్ ను పరిశీలించి ఈ సీజన్లో వచ్చే మలేరియా డెంగు చికెన్ గున్యా వ్యాధులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం జరిగినది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ చెత్త చెదారం లేకుండా శుభ్రపరచుకోవాలని సూచించడం జరిగినది అలాగే ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వకుండా చూసుకోవాలని కోరడం జరిగినది అలాగే మురికి కాలువలను శుభ్రపరచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లీచింగ్ పౌడర్ వేయాలని తిమోపాస్ చెల్లించాలని కోరినారు అలాగే దోమతెరలు వాడాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది.అలాగే రెగ్యులర్గా జరిగేటువంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పరిశీలించి సకాలంలో పిల్లలకు టీకాలు వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవిత ఆశలు పుష్ప మరియు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం..





### ఎంఈఓ కాలేరు యాదగిరి
### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి
### ప్రధానోపాధ్యాయులు బీరం జనార్దన్ రెడ్డి
### జూకంటి కుమారస్వామి దాతృత్వం
### కూతురు ధరణి జన్మదినం సందర్భంగా
### విద్యార్థులకు రూ.10 వేల నోట్ బుక్స్ అందజేత

కేసముద్రం, జూన్ 18: పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం అని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.బేరువాడ గ్రామానికి చెందిన జూకంటి కుమారస్వామి తన కుమార్తె ధరణి జన్మదినం పురస్కరించుకుని ఎంపీ యుపిఎస్ బేరువాడ పాఠశాలలోని ఒకటి నుండి 5వ తరగతి వరకు 60 మంది విద్యార్థులకు రూ.10 విలువైన సుమారు 400 నోటు బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ... పేద విద్యార్థులకు సహాయం చేయడం చాలా మంచి విషయమని,ఈ విధంగా సహాయం చేయడం వలన పేద విద్యార్థులకు విద్యలో సహకరించి నట్టుగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ,ఉచిత యూనిఫార్మ్, ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం విషయ నిపుణులతో బోధన జరుగుతున్నదని, పిల్లల తల్లిదండ్రులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలో హంగులకు రంగులకు మోసపోకండి,ఆర్థికంగా వెనకబడకండి అని ఎంఈఓ కాలేరు యాదగిరి సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వ పాఠశాలకు పంపినట్లయితే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని,ఆ తరగతికి ఆ విద్యార్థి సాధించవలసిన విద్యా ప్రమాణాలు అన్నిటిని సాధించే విధంగా కృషి చేస్తామని యువత,గ్రామ పెద్దలు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు.జూకంటి కుమారస్వామి మాట్లాడుతూ..తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలల ను సైతం నడిపించాలని, మా కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చేర్చడానికి ముందుకు వచ్చానని, విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విషయ నిపుణులు,విశేష అనుభవం ఉన్న ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, వారు నాణ్యమైన, గుణాత్మకమై న విద్యను అందిస్తారని వారిపై నమ్మకం ఉంచి ఎంపీ యుపిఎస్ బేరు వాడ పాఠశాలలో తమ కుమార్తెను చేర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ రఘు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజు, వాగ్య, ఫైజరుద్దీన్, శ్రీనివాస్ ,శ్రీలత, ముత్యం శ్రీను ,రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యయే వ్యాపారం

### ప్రైవేట్ నిర్మలా స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

### ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు



డోర్నకల్ జూన్18: మేజర్ న్యూస్ (సూర్య)అక్రమంగా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,గ్లాసులు, ప్లేట్స్ అమ్మడం చట్టరీత్య నేరమైన ఇష్టరాజ్యంగా అమ్మకం చేస్తున్నా నిర్మలా హైస్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు డోర్నకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రైవేట్ నిర్మలా స్కూల్ ముందు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, టై బెల్ట్ లతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.తక్షణమే ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠ్య పుస్తకాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ చట్టాన్ని తుంగలో తొక్కి చట్టాన్నే చుట్టంగా మార్చుకున్న ప్రైవేట్ నిర్మలా స్కూల్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో %ాఖీ×% డోర్నకల్ మండల అధ్యక్షులు కొడవండ్ల ఉదయ్, నాయకులు పవన్, గూడూరు సాయి, సంతోష్, పెంటిక సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

### సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి

### తెగిపోయిన చెరువుకట్టలకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి



నెల్లికుదురుజూన్ 18 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి అన్నారు.బుధవారం మండలంలోని శ్రీరామగిరివెంకటాపురం గ్రామంలోగంట నాగన్న అధ్యక్షతనభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖనిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాబైస స్వామి హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకుసంవత్సరానికి 12000 జీవనోపాధి కింద అందజేస్తామనిఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు.రావిరాల ఆలేరు రాజుల కొత్తపల్లి గ్రామాల చెరువు కట్టలుగత సంవత్సరం కురిసిన అధిక వర్షాలకు తెగిపోవడంతోఇప్పటివరకు మరమ్మతులు చేయలేదని వెంటనే మరమ్మత్తులు చేయకపోతేచెరువులపై ఆధారపడె వ్యవసాయ రైతులు మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోసహాయ కార్యదర్శిసునీత,మండల సహాయ కార్యదర్శి వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకన్న,కొండేటి శంకర్,నరసయ్య, మౌనిక, సుధారాణి,సావిత్రమ్మ, సులోచన, శ్రీలత,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల పరిధిలోని వావిలాల, మల్లంపల్లి, దర్దపల్లి గ్రామాల్లో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాలకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని,పల్లెలో సురక్షితమైన రహదారులు,తగిన పారిశుధ్య వసతులు లేకుండా మన ప్రజల ఆరోగ్య భద్రత సాధ్యం కాదని,అందుకే సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన ఈ పనులు త్వరితగతిన,నాణ్యతతో పూర్తి కావాలని, ప్రతి గ్రామానికి అవసరమైన వసతుల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారాలు చూపడమే ఒక ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని, అభివృద్ధి కొనసాగించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ చైర్మెన్ లావుడ్య మంజుల నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు,మహ్మద్ మదర్,యాకాంతారవు, మొలుగూరి యాకయ్య,బైరు భార్గవ్ ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి





### ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి

డోర్నకల్ జూన్18 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు శ్రద్ధగా,పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అంద్రు రవీందర్ రెడ్డి అన్నారు. డోర్నకల్ జిల్లా పరిషత్ హెచ్ఎం బండి నర్సింహారావు ఆధ్వర్యంలో నూతన ఒరవడిగా విద్యార్దులకు టీచర్లు అందుబాటలో ఉండేందుకు స్కూల్ లోని వివిద సబ్జెక్ట్, ల్యాంగ్వేజ్ టీచర్లుల నియామకం,ప్రత్యక గదులు కేటాయింపు,కిచెన్ గార్డెన్, కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటును తనిఖీ చేసిన అనంతరం మొక్కలు నాటారు.విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయనిప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి సాధించాయన్నారు.విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు చేరుకునేందుకు నేడు ప్రభుత్వపాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.విద్యార్థులు శ్రద్ధగా,పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని 10వ తరగతి విద్యార్థులు ఇప్పటి నుండే పబ్లిక్ పరీక్షలు కోసం సన్నద్ధం కావాలని ఇందుకు ఏ రకమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలో టీచర్లు సూచనలు చేయాలని డిఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మ, జిల్లా ఎఎస్ఓ చంద్రశేఖర్ ఆజాద్,డిఎస్ఓ అప్పారావు, టీచర్లు అనిత,దయయంతి,బిచ్యా,అప్పిరెడ్డి,రవి,సాహెబ్ అలీ,శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# బాల్యంపై బ్యాగుల భారం - ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం





### ఇష్టం వచ్చినట్లుగా పుస్తకాలు అంటగడుతున్న ప్రైవేట్ పాఠశాలలు

### వయసుకు మించి - పుస్తకాల సంచి

### పుస్తకాల అధిక బరువు పిల్లల పాలిట శాపంగా మారనుంది

### పుస్తకాల బరువు తగ్గాలంటున్న వైద్యులు

దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):బండరాళ్లుగా మారుతున్న బ్యాగులు చూస్తే పెద్దలకే భయం వేయడం ఖాయం.. అంతంత బరువులు వారు ఎలా మోస్తారో.. ఒక్కోసారి తలుచుకుంటేనే బాధవేస్తుంది. హమాలీ పని చేస్తున్నట్లు బరువైన స్కూల్ బ్యాగులతో బడులకు వెళ్లే విద్యార్థులను చూస్తుంటాం. అవసరం ఉన్నా లేకపోయినా వేలాది రూపాయలు వెచ్చించి కిలోల కొద్దీ బరువులను విద్యార్థుల వీపునకు తగిలిస్తున్నారు. పుస్తకాలు సంచుల మోతతో పాటు పాఠశాలల్లో సరైన సదుపాయాలు లేక పిల్లల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. పోటీ చదువుల పేరిట అటు తల్లిదండ్రులు, ఇటు పాఠశాల యాజమాన్యాలు పిల్లలపై పుస్తకాల భారం మోపుతున్నారు. తద్వారా చిన్నారులు విద్యార్థి దశ నుంచే నడుము నొప్పి కండరాల బలహీనత, మెడ, బుజాల భాగాల్లో నొప్పి కలుగుతోంది. అలసటతో బడి నుంచి సాయంత్రం ఇంటికి వచ్చే సరికే నీరసపడిపోతున్నారు. ఇలా పలు రుగ్మతుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు ఇష్టమొచ్చినట్లు పుస్తకాలు అంటగడుతున్నారు. పుస్తకాలు అధిక బరువు పిల్లల పాలిట శాపంగా మారనుంది. ఉదాహరణకు 1వ తరగతి విద్యార్థికి సుమారు రూ. 5 వేల విలువ చేసే పుస్తకాలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అంటగడుతున్నాయంటే.. పుస్తకాల మోత ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. భారీ పుస్తకాల సంచులను మోస్తూ 68 శాతం బాలలు వెన్ను నొప్పిని ఎదుర్కొంటున్నారని ఓ సర్వేలో తేలింది. 7 సంవత్సరాల నుంచి 13 ఏళ్లలోపు వయసు గల 5000 మంది విద్యార్థులపై అసోచామ్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ నిజం వెలుగు చూసింది. ముందు వెన్ను నొప్పితో ప్రారంభమై ఆ తరువాత గూనిగా మారుతుందని ఆ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల వయసుకు మించి పుస్తకాల బరువు మోయకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా మానవ మనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ 1993లో మస్పాల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ పిల్లల సామర్థ్యానికి మించి బరువులు మోయకూడదనే నివేదిక ఇచ్చింది. దీనిపై 2006లో కేంద్రం చట్టం తీసుకొచ్చింది. పిల్లల బరువులో 10 శాతం బరువు ఉన్న పుస్తకాలకంటే ఎక్కువ మోయకూడదని ఆదేశించింది. కానీ పాఠశాలలు ఇవేవీ పట్టించుకోవడం లేదు. 10 శాతం బరువు కన్నా ఎక్కువ బరువును మోస్తే పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. 2020 సంవత్సరంలో ప్రభుత్వం ఒక నూతన పథకానికి శ్రీకారం చుట్టినా అది అమలుకు నోచుకోలేదు. ప్రతి నెల 1వ, మూడవ శనివారం నో బ్యాగ్స్ పద్ధతిని అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ఇది ఎక్కడా అమలుకు నోచుకున్న దాఖలాలు లేవు. పుస్తకాల బరువు తగ్గించాలి పలువురు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం ఉన్న మేరకే పుస్తకాలు వినియోగించాలి. ప్రతిరోజు విద్యార్థులు అన్ని పుస్తకాలు తీసుకెళ్లకుండా అవసరం మేరకే తీసుకెళ్లేలా పాఠశాలలో చర్యలు తీసుకోవాలి. పుస్తకాల బరువు మోయడం ద్వారా పిల్లలు సాయంత్రం ఇంటికి వచ్చే సిరికి నీరసించిపోతున్నారు. విద్యార్థులపై భారం తగ్గించేలా చర్యలు చేపట్టాలని నిపుణులు చెబుతున్నారు. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించేలా ఆయా పాఠశాలల్లో ర్యాక్స్ ఏర్పాటు చేసి టెక్స్ట్ బుక్స్ అన్నీ పాఠశాలల్లోనే ఉంచుతూ, హెరీమ్ వర్క్ బక్స్ మాత్రమే ఇంటికి తీసుకెళ్లేలా చర్యలు చేపడితే విద్యార్థులపై కొంత భారాన్ని తగ్గించవచ్చు. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయని డాక్టర్లు మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న వయసు పిల్లలు ఎక్కువ బరువు మోస్తే వారి వారి శరీరాకృతి దెబ్బతినే అవకాశం ఉంది. బుజాలు, మెడ, నడుము భాగాల్లో నొప్పి కలుగుతుంది. నీరసంగా అనిపిస్తుంది. విసుగు, తలనొప్పి లాంటి సమస్యలు ఎదురవుతాయి. పిల్లలకు పుస్తకాలతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించేలా విద్యాబోధన ఉండాలి. ఈ విషయంలో పాఠశాలల యాజమాన్యాలు, అధికారులు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అతిసారంపై తల్లులకు అవగాహన కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్,జూన్ 18,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన తల్లుల సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అతిసార వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు పరిశుభ్రమైన తాగునీరు మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని, పిల్లలకు సరియైన శుభ్రత ను పాటించడం వంటివి, మలవిసర్జన తదుపరి ఆహారం తీసుకోవడానికి ముందు ఇంటిలోని పెంపుడు జంతువులను ముట్టినప్పుడు చేతులను శుభ్ర పరుచుకోవడం ముఖ్యమని తెలిపారు. అతిసార లక్షణాలు కనబడిన పక్షంలో తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించి ఉచిత వైద్యం పొందాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ తో పాటు జింక్ మాత్రలను వినియోగించడం ద్వారా డీహైడ్రేషన్ నుంచి తప్పించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంల లో క్షేత్ర స్థాయి హెల్త్ సిబ్బంది ప్రతీ గడప గడపకు వెళ్ళి ప్రజలకు సూచనలు అందజేస్తారని జిల్లా ప్రజలు సహకరించి ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, యం పి యాచ్ ఈ ఓ శ్రీనివాస్, సీసీ అనిల్ కుమార్, రాజేందర్, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



జనగామ టౌన్ జూన్ 18 ( సూర్య ):-జనగామ పట్టణంలోని క్రిస్టియన్ శక్తి కేంద్ర ఇంచార్జ్ పెద్దోజు జగదీష్ ఆధ్వర్యంలో బిజెపి 11 సంవత్సరాల అభివృద్ధి సంక్షేమ రక్షణ గురించి రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి నరేంద్ర మోడీ పాలన చాలా బాగుందని రచ్చబండలో ప్రతి ఒక్కరూ కొనియాడారు రక్షణ భద్రత విషయంలో బిజెపి అన్ని దేశాల కంటే ఎంతో ముందు ఉన్నదని ప్రజల సంక్షేమ విషయంలో ఆచి చూచి వివరించి ప్రజల మన్నలను గెలుచుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు కేషాపురం రవి, పట్టణ కార్యదర్శి దూసరి శివకృష్ణ గుజ్జుక రాజు, రమేష్,సాగర్, వినోద్, రామకృష్ణ,కిషోర్, రఘు, మొదలగు వారు పాల్గొన్నారు

## మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడు చోరీ







కమలాపూర్ జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య :- హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో వరుస దొంగతనాలతో ప్రజల కంటి మిద కునుకు లేకుండా పోతుంది. దొంగలు కమలాపూర్ మండలాన్నే లక్ష్యంగా పెట్టుకొని చోరీలు చేస్తున్నట్లుగా ప్రజలలో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇంటిని వదిలి బంధువుల ఇంటికి వెళ్లాలంటేనే ఎక్కడ మా ఇల్లు చోరీ కి గురవుతుందోనని భయం పట్టుకుంది. తక్కువ సమయంలోనే చోరీ కి పాల్పడిన దొంగలను కమలాపూర్ పోలీస్ లు పట్టుకున్నప్పటికీ దొంగతనాలు మాత్రం ఆగడం లేదు. ఇంటి కిరాయి కావాలంటూ గుర్తు తెలియని వ్యక్తి సముద్రాల మల్లమ్మ ను నమ్మించి మెడలో నుండి పుస్తేలతాడు ఎత్తుకెళ్లిన ఘటన మంగళవారం ఉప్పల్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు రోజులుగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తి సముద్రాల మల్లమ్మ ను ఇల్లు కిరాయి కావాలని మంగళవారం అడ్వాన్స్ గా 500 ఇచ్చి రాత్రి వరకు సామానులు వస్తాయని నమ్మించి అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో మంచి నీళ్ళు కావాలని అడిగి నీళ్లు ఇచ్చే క్రమంలో మల్లమ్మ మెడలో ఉన్న పుస్తెలతాడు, నల్లపూసల గొలుసు లాక్కొని పరారైనట్లు బాధితురాలు తెలిపినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసిపి ప్రశాంత్ రెడ్డి, క్రైమ్ అడిషనల్ డీసీపీ బోనాల కిషన్, క్రైమ్ ఏసిపి సదయ్య బుధవారం చోరీ జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుల తో మాట్లాడి త్వరలోనే దొంగలు ఎత్తుకెళ్లిన పుస్తెలతాడు, నల్లపూసల గొలుసును అప్పగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేసును సంబంధించిన అంశాలను చేదించడానికి సీఐ హరికృష్ణ కు తగు సూచనలు చేశారు.

## డీఎస్ఆర్ జెండాల తండాలో దారుణం
## ఇంటి పెద్దను కొట్టి చంపిన తల్లీ,కూతుళ్లు
## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
## కేసు నమోదు చేసిన పోలీసులు



మరిపెడ,జూన్ 18,మేజర్ న్యూస్(సూర్య):కుటుంబానికి అన్ని తానే అయి సాకుతున్న ఇంటి పెద్దను తన కుటుంబమే కబలించింది.ప్రియుడితో మాట్లాడొద్దని మందలించినందుకు తల్లీ, చిన్న కూమార్తె ఆమె ప్రియుడితో కలిసి ఇంటి పెద్దను కొట్టి చంపారు.ఈ అమానుష ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల తండాలో ఆలస్యంగా బుధవారం వెలుగు చూసింది.ఎస్ఐ బొలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మంగలిబండ తండాకు చెందిన దారావత్ సాంకికి,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల తండాకు చెందిన దారావత్ కావ్యతో 25ఏళ్ల క్రితం వివాహమవగా కిషన్ ఇల్లరికంగా వచ్చి అత్తింటి తండాలో ఉంటున్నాడు.ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.కాగా కిషన్ చిన్న కుమార్తె దారావత్ పల్లవి కొంత కాలముగా అదే తండాకు చెందిన భూక్య సురేష్తో చనువుగా ఉంటున్నట్లు బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి తండ్రి కిషన్ చిన్న కుమార్తె ఫోన్లో సదరు యువకుడితో మాట్లాడుతుండగా మందలించాడు.దీంతో ఆగ్రహించిన మృతుడి భార్య కావ్య, చిన్న కుమార్తె పల్లవి, సదరు యువకుడు భూక్యా సురేష్ అతడి తండ్రి చందు, పెద్దకుమార్తె మరో ఇద్దరు కలిసి ఆరుగురు కలిసి కిషన్ చేతులు,కాళ్లు కట్టేసి ఇష్టం వచ్చినట్లు దాడి చేశారు.ఈ దాడిలో కిషన్ కు బలమైన గాయాలై స్పృహ తప్పి పడిపోగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేయించి,మెరుగైన వైద్యం గురించి ఖమ్మం తీసుకొని వెళ్తుండగా మంగళవారం మార్గ మధ్యంలో మరణించాడు.మృతుడు తల్లి ఫిర్యాదు మేరకుపై ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏదునూరి మదారు




పాలకుర్తి జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం బుదవారం హైదరాబాద్ లో జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్యా మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని నిర్ణయించాము.ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘంనికి నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఏదునూరి మదారును రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా ప్రకటించారు. అదేవిధంగా ప్రభుత్వం రజక వృత్తి దారుల లకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులలోఎటువంటి లోపాలు ఉండకూడదు





## మండల ప్రత్యేక అధికారి మరియన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమార్కింగ్ చేసినమండల ప్రత్యేక అధికారి

నెల్లికుదురు జూన్ 18 మేజర్ న్యూస్(సూర్య) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో ఎటువంటి లోపాలు ఉండకూడదనిమండల ప్రత్యేక అధికారి జీలుగు మరియన్న అన్నారు.బుధవారం మండలంలోనివావిలాల,ఆలేరు,బంజార, శ్రీరామగిరి,మునిగలవీడు,జామతండా,నల్లగుట్ట తండాగ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మార్కింగ్ పనులనుజిల్లా హార్టికల్చర్,సెరి కల్చర్ అధికారిజీలుగుమరియన్న పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల పనులకు మార్కింగ్ వేగవంతం చేయాలని, పునాదులు నిర్మాణ పనులు దశలవారీగా పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో బాలరాజు,ఎంపీ ఓ పద్మ,మండల పంచాయతీఅధికారి అనిల్,హౌసింగ్ ఇంజనీర్,పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న రాపాక ఉదయ్



పాలకుర్తి జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త, సమాజ సేవలో ఎప్పుడు ముందుండే రాపాక ఉదయ్ తమ ప్రతీ పుట్టినరోజు మరియు పెళ్లిరోజు సందర్బంగా ఏదోఒక సమాజ సేవలో పాల్గొంటు వస్తున్నారు. ఆ సందర్బంగానే ఈరోజు వారి పెళ్లిరోజు సందర్బంగా ఎంపీపీస్ దర్దేపల్లి పాఠశాలలో చదువుచున్న 40 మంది పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్ బాక్సులు, పెన్సిల్స్, క్రెయాన్స్, ఎరైజర్ మరియు షార్పెనర్స్ సుమారు 3000/-విలువగల స్టేషనరీనీ అందించి వారి ఉదారతను చాటుకున్నారు. వారు చేసే నిస్వార్థ సేవను చూసి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.కె. వెంకటాశం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, వెంకట్ నర్సయ్య గారు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ గారు ఝాన్సీ గారు, సోమ మల్లయ్య గారు, రజిత గారు మరియు సాయి గారు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం



భీమదేవరపల్లి, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య):సహకార రంగంలో పేరుగాంచిన ముల్కనూర్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ముల్కనూర్ బ్యాంకులో ఇటీవల 5 డైరెక్టర్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, 11 నామినేషన్లు దాఖలయ్యాయి. 11 నామినేషన్లలో 6 నామినేషన్లను బుధవారం ఉపసంహరించుకోగా, ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి కె. కోదండ రాములు వెల్లడించారు. 1వ డైరెక్టర్ స్థానం అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, 2వ డైరెక్టర్ స్థానం బొల్లంపల్లి కుమారస్వామి, 5వ డైరెక్టర్ స్థానం గనవేన శ్రీనివాస్, 9వ డైరెక్టర్ స్థానం గుర్రాల భాస్కర్ రెడ్డి, 15వ డైరెక్టర్ స్థానం కాశిరెడ్డి వసంత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. కాగా బ్యాంక్ అధ్యక్ష పదవికి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఈనెల 30న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్యానల్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయగా సంబరాలు చేసుకున్నారు.

# నిజమైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి



పాలకుర్తి జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య)మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఇవ్వాలని పాలకుర్తి మండల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాలకుర్తి ఎంపీడీఓ ని కలిశారు.నిజమైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగలరని పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పాలకుర్తి ఎంపీడీఓ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొబ్బల అశోక్ రెడ్డి,మాచర్ల ఎల్లయ్య,గాదెపాక శ్రీనివాస్,కీర్తి రాజ్ కమల్,లాకావత్ వెంకట్ నాయక్,కోల నారాయణ,జిట్టబోయిన కొంరెల్లి,బీరెల్లి రవి వర్మ,జీడీ శోభన్ బాబు,ఎండీ సాయి మహమ్మద్,ఉప్పుల సాయి కుమార్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆత్మకూరు లో గ్రామ భూభారతి రెవెన్యూ సదస్సు

## ఆత్మకూరు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 18, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆగ్రంపాడు 235, అక్కంపేట 141, పెద్దాపురం 143, చౌళ్ళపల్లి 117, కామారం 107 ,పెంచికలపేట 118, నీరుకుళ్ళ 395 , కటాక్ష పూర్ 107, హౌస్బు జరుగు 78 ,కొత్తగట్టు 231, మల్కపేట 172 ,బ్రాహ్మణపల్లి 44, భూభారతి దరఖాస్తులు రాగా నేడు ఆత్మకూరులో భూభారతి రెవెన్యూ సదస్సు ఉదయం 9 గంటల నుండి మొదలవ నుంది. కావున ఆత్మకూరు రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు మండల తహసిల్దార్ జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు అదేవిధంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూభారతి కౌంటర్లకు హాజరైన సిబ్బందికి అన్ని గ్రామాల ప్రజలు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని వారికి ధన్యవాదములు తెలియజేశారు.

# ఎట్టకేలకు 'రామవిలాస్' విస్తరణకు మోక్షం



**- రోడ్డు ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ అధికారులు**

మరిపెడ,జూన్ 18,మేజర్ న్యూస్(సూర్య):ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మరిపెడ మున్సిపాలిటీ లోని రామావిలాస్ బజార్ రోడ్డు విస్తరణ పనులకు మోక్షం కలిగింది.రోడ్డు విస్తరణ కోసం గతంలో ప్రతిపాదనలు చేయగా.. ప్రతిపాదిత రోడ్డు పైకి ఉన్న నిర్మాణాలను గతంలో కొంత మంది స్వచ్ఛందంగా తీసేశారు. అయితే మేయిన్ రోడ్డుకు సమీపాన ఉన్న కొంత మంది కోర్టుకు వెళ్లీ స్టే తెచ్చుకోవటంతో విస్తరణ పనులు నిలిచాయి.అప్పటి నుంచి అధికారులు వారికి నోటీసులు ఇస్తూ ఎప్పటికప్పుడు వారికి వివరిస్తూ తీసుకోవాలస్సిందిగా సూచించారు.అయితే వారు దానికి ఒప్పుకోకపోవటంతో న్యాయ శాఖ సూచనల మేరకు వారి ఆదేశానుసారం నిబంధనలు పాటిస్తూ విస్తరణ పనులు ప్రారంభించారు.కమిషనర్ నరేష్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ అధికారులు, పోలీసు,రెవెన్యూ,అగ్ని మాపక సిబ్బందితో కలిసి బుధవారం రోడ్డు ఆక్రమిత భవనాలను మార్కింగ్ మేరకు కూల్చివేత ప్రారంభించారు.అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న నాళా ఆక్రమణలు కూడా తొలగించారు.తొలగింపు అనంతరం ఇరుపులా స్టామ్ డ్రైయినేజీ,బీటీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.సీఐ రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు బొలగాని సతీష్,గండ్ర సంతోష్,నగేష్,ప్రత్యేక బలగాలతో సిబ్బంది తొలగింపు సమయంలో అడ్డగింతలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా పులిపంపుల మమత





**మహిళా మండల సమాఖ్య నూతన కార్యవర్గానికి సత్కారం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):మహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన మండల సమాఖ్య అధ్యక్షురాలుగా మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పులిపంపుల మమత ఎన్నికైనట్లు ఐకెపి ఏపిఎం వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో సెర్ప్ ఎన్నికల పరిశీలకులు పీఎం భారతి, డీపీఎం వరలక్ష్మి సమక్షంలో ఎన్నికలు జరుగగా మండల సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా పులిపంపుల మమత, కార్యదర్శిగా అరుణ, కోశాధికారిగా రమ్యశ్రీ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఆర్డీవో గోపి రామ్ ఆధ్యర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ను కలువగా కలెక్టర్ నూతన కార్యవర్గాన్ని అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా 1995 మ్యాక్స్ చట్ట ప్రకారం మండల మహిళా సమాఖ్య విధుల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిసిలు, సీఏలు, విఓఎలు, ఆయా మండల సమాఖ్య అధ్యక్షులు, స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలను వీడి ప్రభుత్వ బడిలోకి

### ప్రభుత్వ విశ్వసనీయత పెరిగిందనడానికి ఇదే సంకేతం

### బడిబాటతో ప్రభుత్వ పాఠశాలకు బారులు తీరుతున్న విద్యార్థులు



దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):అభివృద్ధి చెందిన వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధనతో మెరుగైన ప్రభుత్వ విద్య వైపు ప్రజల నడక మొదలైంది. దేవరుప్పుల మండలం మాదాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్థానిక ప్రైవేట్ పాఠశాలల నుండి సుమారు 20 మంది విద్యార్థులు బుధవారం ప్రభుత్వ పాఠశాలలో చేరడం విశేషం. ఇంకో 10 రోజుల లోపు మరో 50 మందికి పైగా పిల్లలు ప్రైమరీ స్కూల్ కు చేరుతారని గ్రామస్తులతో పాటు ఉపాధ్యాయులు అంచనా వేస్తున్నారు. కాగా అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు నల్ల లలిత అన్నారు. విద్యారంగంలో ప్రభుత్వ విశ్వసనీయత పెరిగిందనడానికి ఇదే సంకేతమన్నారు. తల్లిదండ్రుల అభినందనలు పొందిన ఈ చర్య, పాఠశాల అభివృద్ధికి మరింత ఊతమిస్తోందని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులలో వర్రె సతీష్, చిలుకాని మహేష్, శీల సంపత్, కొంగరి లింగస్వామి, లకావత్ వినోద్, గుగులోత్ బిచ్చా, భూక్య మల్లేష్, భూక్య రమేష్, భూక్యా నవీన్, కావటి యాకన్న, యాద సంపత్, పందేనబోయిన శ్రీను, భూక్య శ్రీను, పన్నీరు కుమారస్వామి, లకావత్ యాకు, లకావత్ శంకర్, లకావత్ శ్రీను యాద సంపత్, పేరపు నరేష్ తదితరులున్నారు. కాగా పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ఘన స్వాగతం పలికి పాఠశాలలోని చేర్పించుకున్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యాధులకే ప్రభుత్వం ఉద్యోగాలలో కానీ, మంచి కాలేజీ సీట్ లలో గాని అవకాశం ఉంటుది అని ఉపాధ్యాయులు సుర్జిత్, జీవన్ అన్నారు. అంగన్వాడి సిబ్బంది విజయ, రజిత తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్



దంతాలపల్లి,జూన్ 18 (సూర్య న్యూస్):మండలంలోని దాట్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి,మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ హాజరై మంజూరు పత్రం అందజేసి,కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని,డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రునాయక్ సహకారం,కృషితో దాట్ల గ్రామంలో మొదటి విడతలో 40మంది అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఇచ్చామని,త్వరలోనే రెండో విడతలో మరికొన్ని ఇండ్లులు రానున్నాయని తెలిపారు.ఇట్టి ఇండ్లు పూర్తి పారదర్శకంగా,అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు.గతంలో బిఆర్ఎస్ నేతలు,మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారే తప్పా, ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,మూడెకరాల భూమి, దళితబంధు, లైటింగ్స్, సీసీ రోడ్లు కేటాయించలేదని విమర్శించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం,డాక్టర్ రామచంద్రు నాయక్ ఎమ్మెల్యేగా గెలిచిన 18 నెలల స్వల్ప కాలంలోనే గ్రామానికి 35లక్షల సీసీ రోడ్లు మంజూరు చేయగా పనులు కూడా పూర్తి చేశామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ సీఆర్ఆర్ కింద మరో 10 లక్షలు సీసీ రోడ్లు త్వరలోనే పనులు జరుగుతాయన్నారు. అలాగే కోమటి కుంట చెరువు కట్టకు 8లక్షల రూపాయలతో గత ఆరునెలల క్రితం తాత్కాలిక పనులు చేశామని,ఇప్పుడు 23లక్షలతో శాశ్వత పనులకు మంజూరు అయ్యాయని, 10లక్షల ఎస్డిఎఫ్ నిధులతో స్కూల్ ప్రహరీ, టాయిలెట్స్, ఏడునర లక్షలతో ఐమాస్ట్ లైటింగ్స్ వేశామని తెలిపారు.దాదాపు కోటి రూపాయల విలువగల పనులు చేశామని,ఇంకా భవిష్యత్తులోను డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ సహకారంతో ఎక్కువ పనులు చేస్తామని తెలిపారు. కాబట్టి గ్రామ ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ భూలక్ష్మి, మండల సీనియర్ నాయకులు మద్రు శ్రీనివాసరావు, పొడిశెట్టి వెంకట నారాయణ,మండల యూత్ ప్రధానకార్యదర్శి కాయిత శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, బషీర్, యస్సి సెల్ అధ్యక్షుడు పోలేపంగు ఇద్దులు, చింత సంతోష్, జనార్దన్, నర్కుటి సాయి, పేర్ల రాజా, మిట్టగడుపుల వెంకన్న, అబ్దుల్, యకన్న కారోబర్ కంట్లం, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి ఆర్థిక సహాయం



జఫర్ గడ్, జూన్ 18 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు దొమ్మాటి శీను గౌడ్ ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి గాయపడటతో బుధవారం యుకౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, తెలంగాణ గౌడ సంఘ%శీ% మండల నాయకులు పట్టాపురి విజయ్ గౌడ్ మాట్లాడుతూ కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ ద్వారా గాయపడిన గీతా కార్మిక కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని వారు అన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిదులు నాతి గణేష్ , బాల్నే రామచంద్రుడు, మూల యాకయ్య గౌడ్ బైరి పవన్ కుమార్ గౌడ్, ఓబులాపురం గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు ఏంపల్లి దర్గయ్య గౌడ్ , మొగులగానీ సాంబరాజు గౌడ్, పచ్చిమట్ల సమ్మ య్య గౌడ్, వడ్లకొండ స్వామి గౌడ్, గిరగాలి రాజు గౌడ్, మొగలిగాని వెంకన్న గౌడ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

# భీమదేవరపల్లి లో ముగిసిన రెవిన్యూ సదస్సులు




భీమదేవరపల్లి, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించింది. ఇందులో భాగంగా ఈనెల 3 నుంచి 18 వరకు భీమదేవరపల్లి మండలంలోని 12 రెవిన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం చివరి రోజున మండలంలోని రత్నగిరి గ్రామంలో సదస్సులు నిర్వహించగా 53 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా మొత్తం 1351 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ రాజేష్ తెలిపారు. మండల వ్యాప్తంగా దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసిల్దార్ అన్నారు. ఇందులో నాయబ్ తహసిల్దార్ సూర్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ విజయ్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి సీఐగా బాధ్యతలు స్వీకరించిన జానకిరామ్ రెడ్డి




పాలకుర్తి జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి నూతన సీఐగా వంగాల జానకిరామ్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్లో టాస్క్ ఫోర్స్ విభాగంలో సీఐ గా పనిచేశారు. ఇక్కడ సిఐగా పనిచేసిన గట్ల మహేందర్ రెడ్డి మహబూబాద్ టౌన్ సిఐగా బదిలీ చేస్తూ వరంగల్ సిపి ఉత్తర్వులు జారీ చేశారు.

## కిరాణా షాప్ లో టాస్క్ ఫోర్స్ తనిఖీలు కాలం చెల్లిన ప్రొడక్ట్స్ లభ్యం



భీమదేవరపల్లి, జూన్ 18(మేజర్ న్యూస్ సూర్య):హనుకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని కొత్తకొండ గ్రామంలో గల సూర్య మార్ట్ లో బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. షాప్ లో అక్రమంగా నిలువ ఉంచిన కాలం చెల్లిన కూల్ డ్రింక్స్, బిస్కెట్స్, అంబర్ ప్యాకెట్లు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల్లో పట్టుకున్న ప్రొడక్ట్స్ విలువ సుమారు రూ.22 వేలు ఉంటుందని పోలీసులు చెప్పారు. ఈ మేరకు ప్రొడక్ట్స్ ను స్వాధీనం చేసుకొని, మార్ట్(కిరాణా షాప్) యజమాని కొత్తకొండ అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్..



## రిమాండ్ కు తరలింపు..

## పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి

దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):గంజాయి కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. బుధవారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఎస్సై సృజన్ కుమార్ తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం ఉదయం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో గల ధరావత్ తండా నుండి ధర్మగడ్డ తండాకు ఉదయం 9:30 సమయంలో ఎస్సై సృజన్ కుమార్ తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ధర్మగడ్డ తండా వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించగా వారిని చూసి ఎందుకు భయపడుతున్నావని ప్రశ్నించి, వారి చేతిలో ఉన్న కవర్ లో ఏముంది అని అడుగగా వారు తడబడుతూ, భయపడుతూ వారి వద్ద గంజాయి ఉన్నదని తెలుపగా వెంటనే ఎస్సై వారిని అదుపులోకి తీసుకొని వారి యొక్క వివరాలు అడుగగా 1) భూక్యా నరేశ్ తండ్రి పేరు బంగి, వయస్సు: 27, లంబాడ జోమటో డెలివేరి బాయ్, గ్రామం దొడ్లబండ తండా పరిది ధర్మగడ్డ తండా, 2) చౌడబోయిన సురేష్ తండ్రి నరసింహ వయస్సు: 22 ముదిరాజ్, వ్యవసాయం, గ్రామం ధర్మగడ్డ తండా కు చెందిన వారు అని చెప్పగా వారిని పంచుల సమక్షంలో విచారించమని కోరగా భూక్యా నరేశ్ హైదరాబాద్ లో పని చేసేటప్పుడు అతని స్నేహితుల ద్వారా సిగిరెట్ తాగడం అలవాటు అయిందనీ వారితో పాటు దుల్ పేట కు వెళ్ళి గంజాయ్ తాగడం కూడా అలవాటు అయిందనీ స్వంత ఊరికి వచ్చిన్నపుడు స్నేహితుడు అయిన చౌడబోయిన సురేష్ కు కూడా గంజాయ్ ఇవ్వడంతో ఇద్దరు కలిసి గంజాయి తాగుతుండే వాళ్ళమని చెప్పినారు. వారి వద్ద నుండి రెండు చిన్న పాకెట్ల గంజాయిని రూ.2 వేల విలువ గల వాటిని స్వాదినం చేసుకొని పంచులు సమక్షములో వారి వద్ద వున్న రెండు ప్లాస్టిక్ కవర్ తెరచి చూడగా అందులో రెండు ప్లాస్టిక్ జిప్ కవర్లు ఉన్నాయి. వాటిని తెరచి చూడగా ఎండిన మొగ్గల మిశ్రమంగా కలిగి ఘాటైన వాసన వస్తుండగా దానిని పంచులు ఈ పదార్థం ఏమిటని అడుగగా వారు ఎండు గంజాయి అని తెలిపినారు. గంజాయిని తూకము వేయగా, అది 20 గ్రాములు ఉందని, సురేష్ వద్ద గల వీవో కంపెనీకి చెందిన నలుపు రంగు మొబైల్ ఫోన్ దాని నెంబర్ 7569132692 ఐఎంఈఐ నెంబర్ 867663044190293 867663044190285 పోలీసు స్టేషన్ కు తీసుకొని రావడం జరిగినదనీ వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగినదనీ, నెరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ ను వారి సిబ్బందిని డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీబీ అంబటి నరసయ్య సీఐ జానకిరామ్ రెడ్డి అను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ పత్రిక సమావేశంలో కొడకండ్ల ఎస్సై రాజు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు శాఖమూరి సుగుణ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



తాటిపాముల వెంకట్రాములు

హనుమకొండ, జూన్ 18, మేజర్ న్యూస్ సూర్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధురాలు శాఖమూరి సుగుణ(91) ఆదివారము రాత్రి హైదరాబాదులోని సి ఆర్ వృద్ధాశ్రమంలో కన్నుమూయడం అత్యంత బాధాకరమని సిపిఐ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి, బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సుగుణ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు దివంగత ఎస్వీకే ప్రసాద్ గారి సతీమణి. ఎస్ వి కే ప్రసాద్ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారని తెలిపారు. వారితో పాటు వారి సతీమణి సుగుణ ఆ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ఎస్ వి కే ప్రసాద్ భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా 1953 నుండి 1961 వరకు బాధ్యతలు నిర్వహించి జిల్లాలో పేద ప్రజలకు భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. 1957 లో చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రజా వాణిని వినిపించారన్నారు. భర్త అడుగు జాడలలో పయనిస్తూ కార్మిక కర్షక ఉద్యమాలలో సుగుణ పాల్గొన్నారని , మహిళా హక్కుల కోసం మహిళా సమాఖ్య నాయకత్వన అనేక ఉద్యమాలు నడిపారన్నారు. . వీరికి ఇద్దరు కుమారులు ,ఒక కుమార్తె ఉన్నారు . కొన ఊపిరి ఉన్నంతవరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడిన సుగుణ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని జోహార్లు అర్పించారు. ఆ వీరనారి ఆశయమైన సమ సమాజ స్థాపన కోసం యువతీ యువకులు ప్రతిన బూనాలని అదే ఆమెకు నిజమైన నివాళులు కాగలవన్నారు. సుగుణ మృతి పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాప ప్రకటనలో తెలిపారు.

# ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

దేవరుప్పుల జూన్ 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేయడం జరిగిందని సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. బుధవారం నమ్మదగిన సమాచారం మేరకుచిన్నమడూరు స్మశాన వాటిక వెనక పేకాడుతున్నట్టు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్ళగా ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించినట్లు పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి తెలిపారు. దేవరుప్పుల పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఐ సృజన్ కుమార్ నేతృత్వంలో చినమడూరు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు తెలిపారు. వీరిలో మడికొండ రవి మేడ అబ్బ సాయిలు ముసిగింపుల వెంకన్న రంపే శివ అంగిడి సతీష్ మడికొండ నరసయ్య మేడ ఎల్లయ్య ఉన్నారు వీరి వద్ద 5వేల రూపాయల స్వాధీనం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు వీరందరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

